


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 295 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 29-నవంబర్ 2024 పేజీలు : 16 వెల రూ.6/



## కేరళ సంప్రదాయ చీరను ధరించి ఎంపీగా
# ప్రియాంక ప్రమాణస్వీకారం

.. వీడియో ఇదిగో

-వయనాడ్ ఉపఎన్నికలో

ప్రియాంకాగాంధీ ఘన విజయం


-ప్రియాంకతో ప్రమాణస్వీకారం

చేయించిన స్పీకర్ ఓం బిర్లా

-ఓనం చీరను ధరించి, రాజ్యాంగ

ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం

కాంగ్రెస్ ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమాణస్వీకారం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ ఓనం చీరను ధరించి ఆమె పార్లమెంటుకు వచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ ఆమెను పార్లమెంటుకు తోడ్కొని వచ్చారు. ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. 2లో




హైదరాబాద్: ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇవాళ (గురువారం) అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలని అన్నారు.అనంతరం ఆర్డీఓ స్థాయి అధికారి అర్జీలను వెరిఫై చేయాలని ఆదేశించారు. 2లో

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం
# కేటీఆర్‌కు సీతక్క సవాల్

-అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనన్న సీతక్క

-ఆందోళన జరుగుతున్న చోటుకే వెళ్లి అనుమతులు ఎవరిచ్చారో అడుగుదామన్న మంత్రి

-హాస్టళ్లలో జరుగుతున్న వరుస ఘటనలపై కుట్ర దాగి ఉందన్న మంత్రి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.


2లో

## రేవంత్ ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోంది..
# హరీష్‌రావు ధ్వజం

హైదరాబాద్: ప్రజలనే కాదు.. పార్లమెంట్‌ను సైతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. ఇవాళ(గురువారం) తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. మల్లన్నసాగర్‌లో తాను భూములు ఆక్రమిస్తే విచారణ జరిపించాలి. ప్రభుత్వం రేవంత్ చేతిలోనే ఉందని సవాల్ విసిరారు. మూసీపై సీఎంతో బహిరంగ చర్చకు సిద్ధం.. ఎక్కడకు రావాలో చెప్పాలని సవాల్ విసిరారు. మూసీపై అఖిలపక్షానికి సిద్ధంగా ఉన్నామని.. కానీ అఖిలపక్షాన్ని చర్చలకు పిలుస్తానన్నముఖ్యమంత్రి తోక ముడిచారని హరీష్‌రావు ఎద్దేవా చేశారు.

**పార్లమెంట్‌ను రేవంత్ ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది..**

మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని మండిపడ్డారు. కేంద్రాన్ని, పార్లమెంట్‌ను రేవంత్ ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని అన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నామని పార్లమెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని అన్నారు. 2లో



## ముంబై పోలీసులకు ఫోన్ కాల్
## ప్రధాని మోదీని చంపేస్తామంటూ



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ముంబై పోలీసులకు ఫోన్ చేసి హెచ్చరించారు. దీంతో అలర్టయిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఓ మహిళ (34) ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్..
## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ : ఇటీవల గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలు తేల్చేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షించనుంది. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనుంది. 2లో

# దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం: కేటీఆర్‌కు సీతక్క సవాల్

**-అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనన్న సీతక్క**

**-ఆందోళన జరుగుతున్న చోటుకే వెళ్లి అనుమతులు ఎవరిచ్చారో అడుగుదామన్న మంత్రి**

**-హాస్టళ్లలో జరుగుతున్న వరుస ఘటనలపై కుట్ర దాగి ఉందన్న మంత్రి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు.హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి



కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

# రేవంత్ ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోంది.. హరీష్‌రావు ధ్వజం

హైదరాబాద్: ప్రజలనే కాదు.. పార్లమెంట్‌ను సైతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తీన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. ఇవాళ(గురువారం) తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. మల్లన్నసాగర్‌లో తాను భూములు ఆక్రమిస్తే విచారణ జరిపించాలి. ప్రభుత్వం రేవంత్ చేతిలోనే ఉందని సవాల్ విసిరారు. మూసీపై సీఎంతో బహిరంగ చర్చకు సిద్ధం.. ఎక్కడకు రావాలో చెప్పాలని సవాల్ విసిరారు. మూసీపై అఖిలపక్షానికి సిద్ధంగా ఉన్నామని.. కానీ అఖిలపక్షాన్ని చర్చలకు పిలుస్తానన్నముఖ్యమంత్రి తోక ముడిచారని హరీష్‌రావు ఎద్దేవా చేశారు.

**పార్లమెంట్‌ను రేవంత్ ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది..**

మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని మండిపడ్డారు. కేంద్రాన్ని, పార్లమెంట్‌ను రేవంత్ ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని అన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నామని పార్లమెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని అన్నారు. రేవంత్‌కు సోనియాగాంధీపై ప్రేమ, గౌరవముంటే.. యూపీఏ ప్రభుత్వం తెచ్చిన 2013భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. రేవంత్‌పై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్‌కు మూవ్ చేస్తామని అన్నారు. మూసీపై ప్రభుత్వాన్ని బాధితుల పక్షాన శాసనసభలో నిలదీస్తామన్నారు. 2014 భూసేకరణ చట్టం ప్రకారం.. మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు పరిహారం చెల్లించామని గుర్తుచేశారు. కట్టిన ఇళ్లను కూల్చుమంటున్నారు సరే.. హైడ్రా కూల్చిన ఇళ్ల సంగతి ఏంటని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం చేసిన పాపానికి శిక్ష ఎవరికి వేయాలని నిలదీశారు. ఇప్పటికే కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూసీ బాధితులను కేసీఆర్ ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లల్లోకి నెట్టి.. రేవంత్ గొప్పలు చెబుతున్నారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఒక్క గుంట ఆక్రమించలేదు..**

కాగా.. రంగనాయక్ సాగర్ దగ్గర హరీశ్‌రావు ఇరిగేషన్ భూములు ఆక్రమించాడంటూ ముఖ్యమంత్రి నిరాధార ఆరోపణలు చేశారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. తాను నిబంధనలకు లోబడి ధరణి ద్వారా భూమిని కొనుగోలు చేశానని, ఒక్క గుంట కూడా ఆక్రమించలేదని స్పష్టం చేశారు. తనపై ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రికి వాటిని నిరూపించాల్సిన బాధ్యత ఉందని, ఆయన ఎప్పుడు వస్తారో చెబితే తాను ఆ భూమి వద్దకు వస్తానని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిని బదలాయించుకుని



హరీశ్‌రావు రంగనాయక సాగర్‌లో ఫామ్‌హౌస్ నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సీఎం ఆరోపణలపై హరీస్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.ఒక్క గుంట భూమి ఆక్రమించినట్లు తన చరిత్రలోనే లేదని, ఆక్రమణల చరిత్ర ముఖ్యమంత్రికే ఉందంటూ ధ్వజమెత్తారు. ఆక్రమణలలో మునిగితేలే రేవంత్ రెడ్డికి అందరూ దొంగల్లానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను అమలు చేయలేక ప్రతిపక్షంపై నిందలు వేస్తూ రేవంత్ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. 11 నెలల కాలంలో సీఎం, ఆయన మంత్రులు చేసిందేమీ లేదని విమర్శించారు. లోపాలను ఎత్తిచూపుతున్న కేటీఆర్‌పై కేసులు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు

# ధరణి అర్జీలకు మోక్షం.. పెండింగ్ దరఖాస్తులపై నేటి నుంచి స్పెషల్ ఫోకస్...


హైదరాబాద్: ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇవాళ (గురువారం) అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలని అన్నారు.అనంతరం ఆర్డీఓ స్థాయి అధికారి అర్జీలను వెరిఫై చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో , ఆర్డీఓలు పంపిన వివరాల ఆధారంగా అర్జీలను అడిషనల్ కలెక్టర్ ఆమోదించవచ్చని, తిసస్కరించవచ్చని తెలిపారు. ఫైనల్‌గా కలెక్టర్ తుది నిర్ణయం తర్వాత అడిషనల్ కలెక్టర్ ఆమోదించాలని సూచించారు.

**భారీగా పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య..**

గతంలో అన్ని మాడ్యూల్స్ కలెక్టర్లే చేయడంతో.. ఆ పనిభారంతో అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండేవని చెప్పారు. ఇప్పుడు వారికి పని తగ్గించి.. అందులో కొన్ని బాధ్యతలు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవోలకు అప్పగించారు. ప్రభుత్వం వచ్చాక 3 సార్లు స్పెషల్ డ్రైవ్‌లు.. అయినా పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ కాలేదని అన్నారు. ప్రభుత్వ ఒత్తిడితో దాదాపుగా అన్నీ రిజెక్ట్ చేసుకుంటూ పోయారన్నారు.. ఆ తర్వాత మళ్లీ అప్లై చేసుకోవడంతో పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య భారీగా పెరుగుతుందని చెప్పారు. ప్రత్యేకంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రిలో ఎక్కువ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గతంలో ధరణి విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని అన్నారు.. కొత్త ఆర్వోఆర్ చట్టం ఈ అసెంబ్లీ సెషన్స్‌లో తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ లోపు ధరణి పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని నవీన్‌మిత్తల్ తెలిపారు.

**జీరో స్టేజికి తీసుకురావాలి...**

కాగా.. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిశీలించి జీరో స్టేజికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తులు వేగవంతంగా క్లియర్ చేసేందుకు ఎమ్మార్వోలకు అదనంగా లాగిన్‌లు ఇచ్చారు. రోజుకు వంద చొప్పున పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలని లక్ష్యం విధించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకూ ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని.. తిరస్కరిస్తే, ఎందుకు రిజెక్ట్ చేశారో తెలుపుతూ రిమార్కులను




నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఓపెన్ చేసేందుకు, వాటి పరిష్కారానికి అవసరమైన రిపోర్టులు అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక లాగిన్‌లు ఇచ్చారు. ఇప్పటి వరకూ తహశీల్దార్లకు ఒకే లాగిన్ ఉండేది.

**మరో లాగిన్ ఇవ్వాలని ఆదేశం...**

ఆ లాగిన్ ద్వారానే ధరణి దరఖాస్తుల పరిశీలన, రిపోర్టుల అప్‌లోడ్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేవి. ఇప్పుడు వారికి అదనంగా మరో లాగిన్ ఇవ్వాలని కలెక్టర్లకు మిత్తల్ సూచించారు. ఒక లాగిన్ ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, మరో లాగిన్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్లకు (డీటీ) ఇచ్చిన లాగిన్ ద్వారా ధరణిలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ లాగిన్‌లు ఇచ్చే అధికారం కలెక్టర్లకు ఉండేది. ఆ బాధ్యతలను నుంచి వారిని తప్పించి అదనపు కలెక్టర్లకు అప్పగించారు.

**ప్రత్యేక మాడ్యూల్..**

ప్రతి సమస్య పరిష్కారానికీ ఒక ప్రత్యేక మాడ్యూల్ ఉందని.. వాటి ద్వారా అన్నీ పరిష్కరించాలని సూచించారు. పరిష్కారానికి వీలులేని దరఖాస్తులు ఉంటే కారణాలు చెప్పి రిజెక్ట్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూల్ పొజిషన్‌కు లోబడి పనిచేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొన్ని మాడ్యూల్స్‌లో వచ్చిన దరఖాస్తులకు మాత్రమే ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి.. మిగతా దరఖాస్తులను చెక్‌లిస్టులో ఉన్న సమాచారం ఆధారంగా అప్రూవ్ చేసేవారని అన్నారు. ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి పలికి.. ప్రొసీడింగ్ ఆర్డర్‌ను తప్పనిసరిగా అప్‌లోడ్ చేసే విధానాన్ని తీసుకొచ్చినట్లు నవీన్‌మిత్తల్ వెల్లడించారు.

## కేరళ సంప్రదాయ చీరను ధరించి ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం.. వీడియో ఇదిగో

**-వయనాడ్ ఉపఎన్నికలో ప్రియాంకాగాంధీ ఘన విజయం**



**-ప్రియాంకతో ప్రమాణస్వీకారం చేయించిన స్పీకర్ ఓం బిర్లా**

**-ఓనం చీరను ధరించి, రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం**

కాంగ్రెస్ ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమణస్వీకారం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ ఓనం చీరను ధరించి ఆమె పార్లమెంటుకు వచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ ఆమెను పార్లమెంటుకు తోడ్కొని వచ్చారు. ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. 4.10 లక్షల భారీ మెజార్టీతో ఆమె జయకేతనం ఎగురవేశారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పడ్డాయి. నాందేడ్ ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారాల కార్యక్రమం ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నం 12 వరకు స్పీకర్ వాయిదా వేశారు. రాజ్యసభ కూడా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

# ముంబై పోలీసులకు ఫోన్ కాల్ ప్రధాని మోదీని చంపేస్తామంటూ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ముంబై పోలీసులకు ఫోన్ చేసి హెచ్చరించారు. దీంతో అలర్టయిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఓ మహిళ (34) ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముంబై పోలీస్ కంట్రోల్ రూంకు ఓ మహిళ ఫోన్ చేసి ప్రధాని మోదీని చంపేందుకు ప్లాన్ సిద్ధం చేశామని తెలిపింది. ఇప్పటికే ఆయుధం కూడా రెడీ చేశామని చెప్పింది. ఈ ఫోన్ కాల్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సదరు మహిళను పట్టుకున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ : ఇటీవల గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలు తేల్చేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షించనుంది. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనుంది. పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని సీఎస్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట చేసే ముందు కిచెన్ పరిశీలించి పరిశుభ్రత నిర్ధారించాలి, ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు ఆహారం వడ్డించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

## సెకండ్ ఏఎన్ఎం ల పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలి:: ఏఐటియుసి. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

సెకండ్ ఏఎన్ఎం ల సమస్యలపై డి యం అండ్ హెచ్ ఓ. కి వినతి పత్రాన్ని అందజేసి, శాలువా తో సత్కరించిన ఏఐటీయూసీ నాయకులు. ఈ సందర్భంగా ఏఐ టియుసి. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, డిసెంబర్ 29వ తేదీన నిర్వహించే పరీక్షలకు, గతంలో విడుదల చేసిన 1931పోస్టు లకు అదనంగా పెంచి నియామకాలు చేపట్టాలని కోరారు. వయసు రీత్యా అవకాశం లేని రెండవ ఏఎన్ఎంల కు 10,లక్షల రూపాయలు, లైఫ్ టైం గ్రాట్యుటీ కింద రిటైర్డ్ మెంట్ సమయంలో ఇవ్వాలని,100/, గ్రాస్ సాలరీ తక్షణమే అమలు చేయాలని, పరీక్ష రాసినా కూడా ఉద్యోగం పొందే లేనటువంటి సెకండ్ ఏఎన్ఎం లకు పలితాల అనంతరం గ్రాస్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు , పరీక్ష సిలబస్ లో చేసే వర్క్ ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలనీ, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని, పిహెచ్ సిలలో ఏ ఎన్ ఎం లను ఓపీ డ్యూటీలు చేయిస్తున్నారు, ప్రతీ పిహెచ్ సిలలో ఒక ఓపి ఎ ఎన్ యం ఉండేలా ఏర్పాటు చేసి, తద్వారా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు పి సరోజన,కోడి సుజాత, కొమురం సుజాత, సంపూర్ణ, లక్ష్మి, స్వప్న, శోభారాణి పావణి, భాగ్య , ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు





అక్షర విజేత ఖమ్మం:

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులుఅర్పించినారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... పూలే అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి సల్పిన మహనీయుడని,1873 లో సెప్టెంబర్ 24న, పూలే అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి "సత్యశోధక్ సమాజ్" (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)నుఏర్పాటుచేశారని,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి ఈ సంఘంలో అన్ని మతాలు,కులాల ప్రజలు చేరవచ్చని, లాంగ్రేజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక వ్యక్తిగా పరిగణించబడ్డారని, వారు, వారి భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని,వారు మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి గాంచి విద్య యొక్క విస్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త అని కొనియాడి మనం అందరం వారు చూపిన సేవా బాటలో పాయనిచాలని అదే మనం వారికిచ్చే నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, మలీదు వేంకటేశ్వర్లు, బ ల్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,బోజెడ్ల సతీష్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కమతం రామక్రిష్ణ, మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, చల్లా ప్రతిభారెడ్డి,నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, నగర కాంగ్రెస్ నాయకులు వాసిం భాయ్, ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ఫజల్ ,మహమూద్, రజి భాయ్, గద్దం వెంకటయ్య, నకారపువేంకటేశ్వరరావు, రమణ, భూక్యా సురేష్ నాయక్, రాకేష్, వీరయ్య గౌడ్,మున్నా,ముజాహిద్దీన్,జయప్రకాష్ నాయుడు, యశ్వంత్, లక్ష్మి , చంద్రిక తదితర నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళి

అక్షర విజేత ఖమ్మం :



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఖమ్మం,సంజీవరెడ్డి భవన్ లో సమాజంలో అనగారిన అభ్యున్నతి కోసం, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసినగొప్పసంస్కర్త,మానవతావాది జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి కార్యక్రమములో పూలు వేసి ఘన నివాళులు అర్పించిన భూక్యా సురేష్ నాయక్ పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**-ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు.**



అక్షర విజేత పెబ్బేర్

పెబ్బేర్,మండలం గుమ్మడం గ్రామానికి చెందిన బోయ,కే బాలమ్మ వృద్యాపరిత్య చనిపోయిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువనేత ,డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం చేసి బాలమ్మ మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బి.హరికుమార్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి కురుమయ్య మల్లికార్జున్ శాంతయ్య ఆంజనేయులు విష్ణుకుమార్ కండక్టర్, గొల్ల చెన్నయ్య కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కి నివాళి అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



అక్షర విజేత ఖమ్మం:

గుండెపోటుతో మరణించిన పోటు ప్రసాద్ మృతదేహాన్ని మమత మార్చురీ నందు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,వసంత లక్ష్మి. పోటు ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. వారి మరణం తీరని లోటని వారితో ఉన్నఅనుబంధాన్నిగుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమంత్ రావు,నగర కార్యదర్శి జానిమియా,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,జిల్లా మహిళ నాయకురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.

## 9డిసెంబర్ 1 న గజ్వేల్ లో నిర్వహించే సిపిఎం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి



**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**

అక్షర విజేత, కొమురవెల్లి:

సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 1, 2వ తేదీలలో గజ్వేల్ పట్టణంలో జరుగుతాయని డిసెంబర్ ఒకటో తేదీన ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు ప్రజలు పార్టీ శ్రేణులు కార్మికులు రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవి%శీ%దర్ తో కలిసి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలంలోని గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమిస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని, గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై చేయాల్సిన పోరాటాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు డిసెంబర్ 1న జరిగే ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల నాయకులు బోడిగం వరలక్ష్మి, నాయకులు పాచికంటి బాలరాజు, పబ్బోజు దుర్గయ్య, బోడిగం రాంరెడ్డి, శ్రీనివాస్, నక్కల లక్ష్మి, బూరుగు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సిపిఎం సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలు






**-ఏర్పాట్లు పూర్తిచేసిన ఆహ్వాన సంఘం...**
**-నేడుబహిరంగ సభ....**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక...**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సిపిఎం సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలునవంబర్ 29,30, డిసెంబరు 1 తేదీలలో పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువుగా ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల విజయవంతం కై గత 20 రోజులుగా8 కమిటీలుగా ఆహ్వాన సంఘంగా ఏర్పడి మహాసభల విజయవంతం కై ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మహాసభల ప్రచారం కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రధాన వీధుల్లో వాల్ రైటింగ్, సిపిఎం పార్టీ జెండాలు,తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరణ చేశారు. దీంతో సూర్యాపేట పట్టణం ఎర్రమయంగా తయారు అయింది. ఈ మహా సభలకు జిల్లా వ్యాప్తంగా 500 మంది ఎంపిక చేసిన ప్రతినిధులుల తో పాటుఆహ్వానితులు, సీనియర్ సిటిజన్స్ ఈ మహాసభలో పాల్గొంటున్నారు. సూర్యాపేట పట్టణంలో మహాసభల ప్రచారానికై మైకు ప్రచారం విస్తృతంగా చేపట్టారు. మహాసభల నిర్వహణకోసం జిల్లావ్యాప్తంగా సిపిఎం పార్టీ శ్రేణులు ఇంటింటికి సిపిఎం పేరుతో ప్రజల వద్దకు వెళ్లి మాస్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టగా ప్రజల నుండి విస్తృతంగా స్పందన వచ్చింది.

**నేడు బహిరంగ సభ....**

సిపిఎం పార్టీ జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కుడ కుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్లు నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శనకు ముందు1000 మంది యువకులచే రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు జరగనుంది. ఈ కవాతు విజయవంతంకై వివిధ మండలాల్లో యువకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. 500 మంది కోలాట దళం ప్రదర్శన, డప్పు కళాకారులతో పాటు విచిత్ర వేషధారణలు ఉంటాయి. ర్యాలీ అనంతరం వేలాది మందితో గాంధీ పార్కులో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకుసిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుజూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారు.



**మహాసభలకు ఏర్పాట్లు పూర్తి...**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

ఈనెల 29,30, డిసెంబర్ 1 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా తృతీయ మహాసభల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మహాసభల సందర్భంగా ఈనెల 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా రెండు రోజులపాటు హాజరయ్యే ప్రతినిధులకుఎలాంటి లోటుపాట్లు లేకుండాఅన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

# దేశ అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం

**-ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

వ్యక్తి ఎదిగినప్పుడు సమాజం ఎదుగుతుందని సమాజం ఎదుగుదలతో దేశ అభివృద్ధి జరుగుతుందని అలాంటి అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల పోరాటం రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. చట్టపరమైన మార్పులతో పాటు అభివృద్ధి చట్టాల మార్పు పై అవగాహన ఎంతో అవసరం అన్నారు. చట్టాలపై న్యాయవాదులకు పూర్తి అవగాహన ఉన్నప్పుడే కేసుకు సత్వర పరిష్కారం లభించి కక్షిదారులకు సరైన న్యాయం చేయగలుగుతారన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఒకరి ద్వారా ఒకరు చర్చ జరుపుకున్నప్పుడే ఏ విషయమైనా అవగతం అవుతుందని అన్నారు. కేసును స్వీకరించడమే కాకుండా ప్రతి కార్యక్రమంలో మహిళ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. పేద ప్రజల రక్షణ కోసం ఐ ఏ ఎల్ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐ ఏ ఎల్ కృషి చేస్తుందన్నారు. వృత్తిలో ఎదురవుతున్న సవాలు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు నూతన చట్టాలపై




అవగాహనకు నవంబర్ 30న వరంగల్ జరుగు రాష్ట్ర మహాసభల్లో చర్చించి తీర్మానాలను రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డప్పు మల్లయ్య , కేవిఎల్ గుడిపూడి వెంకటేశ్వర్ రావు, బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి, సత్యనారాయణ పిల్లే, బిక్షమయ్య గౌడ్, , కొంపెల్లి లింగయ్య, కాకి రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణ, మహిళా న్యాయవాదులు పెండెం వాణి, కూచిపూడి శశిరేఖ, బి సుజాత , కాసం సరిత, కే ప్రియదర్శిని, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

అక్షర విజేత

29 శుక్రవారం , నవంబర్ 2024

# సంభాల్ ఘటన దారుణం కుట్రపూరితం

## -ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్

అక్షర విజేత తిరుమలాయపాలెం

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సంభాల్ లో జరిగిన కాల్పుల ఘటన , అంతకుముందు చోటు చేసుకున్న సంఘటనలు దారుణం , కుట్ర పూరితం , కండనీయమని ఖండనీయమని ప్రముఖ విద్యావేత్త ,న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం కుమ్మక్కై మత చిచ్చును రగిలించారని విమర్శించారు. ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం అనుసరించిన విధానం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలా రాచే విధంగా ఉందని, ఇది మన దేశ లౌకికతకు తీరం విఘాతం కల్పించే చర్యయని అసద్ విమర్శించారు. నిరసన చేస్తున్నా సామాన్యులపై పోలీసులు కాల్పులు జరిపి, నలుగురినీ హతమార్చారని , ఈ ప్రభుత్వ హత్యని పేర్కొన్నారు.ఇటీవల సంభాల్ నగరం లో కొందరు మతోన్మాదులు , చాందసవాదులు స్థానిక న్యాయస్థానంలో అక్కడి షాహీ జామా మసీదు కింద శివలింగాలు ఉన్నాయని , సర్వే తలపెట్టాలని సివిల్ ధావాను వేగా వెంటనే విచారణ స్వీకరించిన న్యాయస్థానం ఆ వెంటనే ఏకకాలంలో సర్వే చేపట్టాలని ఆదేశాలు జారీ చేయగా ఆదేశాలను అనుసరించి ప్రభుత్వ యంత్రాంగం కొద్ది సమయం లో నే సర్వే చేపట్టడం వినూత్నంగానూ , విడ్డూరంగా ఉందన్నారు. ముస్లిం పెద్దలు స్థానిక ముస్లింలను కోర్టు తీర్పును గౌరవిస్తూ శాంతియుతంగా సర్వే కు సహకరించాలని కోరారు. సర్వే జరిపిన సిబ్బంది ఎటువంటి దాఖలు కనిపించక ,వెను తిరిగి , మరోసారి ఎటువంటి కోర్టు ఆదేశం లేకుండానే సొంతంగా రెండోసారి సర్వే జరపాలని నిర్ణయించుకొని పోలీసుల బందోబస్తుతో మసీదు లో ప్రవేశించడాన్ని స్థానిక ముస్లింలు నిరసన వ్యక్తం చేయడానికి గుమ్మి కూడగా మరోసారి ముస్లిం పెద్దలు లోకం చేసుకుని ఒకటి కాదు రెండు కాదు పదిసార్లు సర్వే చేసుకొని ద్దాము అంటూ స్థానిక ముస్లింలను వెనుకకు పంపే క్రమంలో ఒక సీఐ దుర్భాషలాడుతూ మత రగిలించే ప్రయత్నం చేస్తూ వారిని రెచ్చగొట్టారు. ఆ తర్వాత ఫైరింగ్ కు , నలుగురు యువకుల మరణానికి దారి తీసింది ఈ దుర్మార్గం అమానుషమని 1947 ఆగస్టు 15న రూపొందించిన పీపుల్ వర్షిప్ యాక్ట్ , 1991లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో సైతం దేవాలయాలను మసీదుల ను ఉద్దేశించి ,



యదాతదా స్థితిపై చేసిన తీర్మానం కూడా ఉల్లంఘించే విధంగా కొన్ని సంవత్సరాలుగా న్యాయస్థానాలు దావాల ను స్వీకరించడం సర్వే కు ఆదేశాలు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఇది విరుద్ధమని , ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శీతాకాలా సమావేశాలలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ఇదే సమయంలో ఇలాంటి అంశాలపై ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని కోరారు. యూపీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై చర్యలు చేపట్టకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

## - వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి కుమార్

అక్షర విజేత మరిపెడ:-

ఉచిత వైద్య శిబిరాలు పేదల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయని వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి కుమార్ అన్నారు. గురువారం మరిపెడ మండలంలోని బురహన్ పురం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.నేడు మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ




చేశారు.కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి సుమలత,సూపర్వైజర్ లక్ష్మీ కుమారి, హెచ్ఈఓ కృష్ణ, ఏఎన్ఎం లలిత, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఆశ కార్యకర్త వెంకటరమణ, సంస్థ సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.

అక్షర విజేత గద్వాల ప్రతినిధి

గద్వాల పట్టణ కేంద్రంలోని క్రిష్ణవేణి చౌక్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక తత్వవేత్త, నిత్యస్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కబీర్ దాస్ నరసింహులు ముదిరాజ్ ఈ సందర్భంగా కబీర్ దాస్ నరసింహులు గారు మాట్లాడుతూ సమాజంలో కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని,విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు.

వారి ఆశయ సాధనకు యువత ప్రతి ఒక్కరు కూడా నడుము బిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, గద్వాల్ తాలూకా అధ్యక్షులు టి ఎన్ ఆర్ జగదీష్, యువజన జిల్లా అధ్యక్షులు అద్వకేట్ పాండు, జిల్లా జాయింట్ సెక్రెటరీ నంబర్ నరసింహ,జిల్లా ఉపాధ్యక్షులు గొబ్బూర్ శీను,కేకే భాయి, గద్వాల పట్టణ ప్రధాన కార్యదర్శిడబ్బులేటీ



నరసింహ,క్రిష్ణ,మదనపల్లి నరసింహ,రాజు,గద్వాల్ పట్టణ యువజన అధ్యక్షులు రఘు గద్వాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్లంబర్ జగదీష్,కబీర్ దాస్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# 15వ ఎఫ్.సి.టైడు గ్రాంట్స్ ద్వారా అయిజ పట్టణం నందు పెద్ద వాగు బ్రీడ్జ్ దగ్గర వేసిన త్రాగునీటి మెయిన్ పైపులైన్ ప్రారంభోత్సవానికి





అక్షర విజేత అయిజ

ముఖ్య అతిథిగా హాజరైన విజయుడు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రం నందు నేడు పెద్దవాగు బ్రిడ్జ్ దగ్గర వేసిన త్రాగునీటి మెయిన్ పైప్ లైన్ ప్రారంభోత్సవంలో పూజా కార్యక్రమాలు జరిపించి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న మున్సిపాలిటీ కమిషనర్ రాజయ్య అయిజ మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్చార్జి వావిలాల రంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏక్లాస్ పురం నరసింహారెడ్డి బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మహబూబ్ పాషా మున్సిపాలిటీ ఏ.ఈ.రాజశేఖర్ కౌన్సిలర్లు చాకలి నరసింహులు పూజారి వెంకటేష్ శ్రీరాములు తెలుగు ఆంజనేయులు, బి ఆర్ ఎస్ నాయకులు చాకలి హుస్సేన్ ఎండీ ఖాజా నేష వెంకటేష్ అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్ టీఆర్ఎస్వి నాయకులు



చాకలి నరేష్ రాజు నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగపురి గ్రామంలో విషాదం కరెంట్ షాక్ తో బాలిక మృతి

అక్షర విజేత, కొమురవెల్లి:



సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం నాగపురి గ్రామానికి చెందిన మజ్జిగ నరసింహులు గురువారం రోజు ఉదయం 07 గంటల 40 నిముషంలకు నరసింహులు యొక్క కుమార్తె మజ్జిగ కావ్య వయసు 16 సంవత్సరాలు వారి ఇంటిలో గల కులాయి నుండి నీరు పట్టుటకు నీటి మోటర్ ను ఆన్ చేయు క్రమంలో మోటార్ కు ఉన్న వైరు తేలి ఉండడం గమనించకపోవడం తో అట్టి వైరు కావ్య కు తగిలి కరెంట్ షాక్ వచ్చి కింద పడడముతో కావ్యను చేర్యాల గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగ డాక్టర్ పరిశీలించి చనిపోయినట్టుగ నిర్ధారించినారు అని మృతురాలి తండ్రిగారు ఇచ్చిన దరఖాస్తు మేరకు కొమురవెల్లి ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆసరాగా

### - కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు



అక్షర విజేత మరిపెడ:-

పేద ప్రజలకు ఆసరాగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు అన్నారు.మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశాలనుసారంగా సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారు మల్లికంటి ఎల్లమ్మ కు 28000 రూపాయల చెక్కు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా,పంటల భీమా పథకాలకు రైతన్నలు అందుకుంటున్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన గద్వాల తాలుకా కాంగ్రెస్ పార్టీ నాయకు



అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ ఆదేశానుసారం గద్వాల జిల్లా కేంద్రంలోని క్రిష్ణవేణి చౌరస్తా నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి గద్వాల పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కొటేష్,నాగరాజు,గోపాల్ వర్మ,నంబర్ నర్సింహులు,కిఫాయిత్,బిల్డర్ రామకృష్ణ,కృష్ణయ్య గౌడ్, కపత్రాల వెంకట్రాములు,దౌలన్న, రియాజ్,సాంబ గౌడ్, నాగరాజు తదితరులు ఉన్నారు

## నూతన డ్వాక్రా భవనం ప్రారంభించిన కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో నూతన డ్వాక్రా భవనము ప్రారంభోత్సవం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మల్లిక, డ్వాక్రా పొదుపు సంఘం మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో హనుమాన్ దేవాలయం అభివృద్ధికి శ్రీకారం



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ దేవాలయం అభివృద్ధికి చైర్మన్ గూదూరి రఘుపతి రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామంలో దాతల సహకారంతో అభివృద్ధి జరుగుతుంది. అందులో భాగంగా ఒక దాత సహాయంతో దేవాలయం వెనకాల గల ఖాళీ స్థలంలో ఒక రూమ్ నిర్మాణానికి గురువారం రఘుపతి రెడ్డి తో పాటు గ్రామస్తులు భూమి పూజ చేసి ముగ్గును పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




**అక్షర విజేత ఖమ్మం :**

గత 15 రోజుల నుండి తెలంగాణ ఖమ్మం నియోజకవర్గం శ్రీనివాస నగర్ 27 28 17 డివిజన్లో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం నమోదు చేయడం జరుగుతుంది ఇప్పటివరకు మూడు డివిజన్లు కలిపి 18 వందల సభ్యత నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సామినేని శేషగిరిరావు పెండ్యాల నరసింహారావు చింతల మల్లేశం మండలసుబ్బయ్య తలపనేని జయరాం దేవినేని గురువయ్య బొబ్బూరి రాంబాబు కామినేని శ్రీనివాసరావు మండల శ్రీనివాస్ ఎస్కే సమీర్ లక్ష్మయ్య యాదవ్ చెరుకూరి వెంకటేశ్వర్లు కుర్రా రంగారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణిజం పై నిరంతరం పోరాడిన వ్యక్తి పూలే

**-సిపిఎం నాయకులు.**

**-ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి.**



**అక్షర విజేత బోనకల్ :**

బ్రాహ్మణుడే దేవుడు అనే భావన నుండి బయటకు వచ్చినప్పుడే శూద్రులకు, అతిసూద్రులకు న్యాయం జరుగుతుందని బ్రాహ్మణిజంపై నిరంతరం పోరాడిన వ్యక్తి పూలె అని సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు పూలేకి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ రైతుల సమస్యల కోసం పోరాడిన మొట్టమొదటి సంఘసంస్కర్త పూలే అని, రైతులు పడుతున్న అనేక ఇబ్బందులను చూసి వారి సమస్యలను ఆనాటి బ్రిటిష్ వారి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పోరాడారని, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్, బోనకల్ శాఖా కార్యదర్శి ఉప్పర శ్రీను, పార్టీ సభ్యులు నారపోగు జాన్ సైమన్, ఇరుగు పుల్లారావు, ఏసుపోగు బాబు, పార్టీ సీనియర్ కార్యకర్త దొప్ప సంజీవులు, బంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేర్ వ్యవసాయమార్కెట్ యార్డులో షాపులు కిరాయికివేలం ప్రకటన

**అక్షర విజేత**

పెబ్బేరు పరిదీవ్యవసాయ మార్కెట్ ఆ దినములో ఉన్న షాపులను కిరాయికి ఇచ్చేందుకు ప్రకటన విడుదల చేశారు మొత్తం 15, షాపులకు వేలం నిర్వహించనున్నామని షాపులు అద్దెకు కావాల్సిన వారుదరఖాస్తు చేసుకోవచ్చు, దరఖాస్తు ఫారాల కోసం రూ. 2000. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ.20,000గా నిర్ణయించారు దరఖాస్తు చివరి తేదీ డిసెంబర్ 7, తారీకు వరకు చేసుకోవాలి డిసెంబర్ 10వ తారీకు నా బహిరంగ వేలం ఉంటుందని ఇతర వరాలకు చైర్మన్,ప్రమోదిని. వైస్,చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి సెక్రెటరీ అనిల్ కుమార్ ను సంప్రదించాలని కోరారు

## కడుపులో కాలుతూ కార్మికులు జీతం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గ్రామ పంచాయతీ కార్మికుల 10 నెలల జీతాలు ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది.






**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

గంజిపేట రాజు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు. జోగులంభ గద్వాల జిల్లా. గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ ఇఫ్ట్ అనుబంధం కార్మికులు పెండింగులో ఉన్న 10 నెలల వేతనాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు గంజిపేట రాజు హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ్యం,నర్సరీలు,వాటర్ మెన్,వీధి దీపాల నిర్వాహణ,ఆఫిసు నిర్వహణ తదితర పనులలో వివిధ కేటగిరీల క్రింద పని చేస్తున్న సిబ్బంది వేతనాలను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను పెంచి వారికి పీఆర్ సీ తరహాలో నిర్ణయాత్మకమైన ఉద్యోగ భద్రతకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారని, కావున ముఖ్యమంత్రి చేసిన నిర్ణయాన్ని అమల్లోకి తీసుకు వచ్చేందుకు వెంటనే జీ.వో జారీ చేయాలని డిమైండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 36 వేల గ్రామ పంచాయతీ కార్మికులకు కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ తదితర పద్దతుల్లో పనిచేస్తున్న కార్మికులకు అదే విధంగానే వర్తింపచేయాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి ఆధారంగా వెంటనే కార్మికులకు వేతనాలు పెంచి కేటగిరీల వారీగా వేతనాలను చెల్లించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు,కార్మికులకు ప్రభుత్వం వేతనాలు పెంచి జీఓలను జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు,ప్రభుత్వం జీ.ఓ.జారీచేసి చేతులు దులుపుకొని వేతనాలు చెల్లించకుండా జాప్యం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునఃపరిశీలన చేసి పంచాయతీ వర్కర్ల కు కార్మికులకు 30 శాతం పీఆర్సీ ప్రకారం జీతాలు,మల్టీపర్పస్ రద్దు చేయాలని కేటగిరీల వారిగా పెంచి ఇవ్వాలని గంజిపేట రాజు డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు విడుదల చేసిన జీవోలు అన్ని అమలు చేయడంలో జిల్లా అధికారులు విఫలమయ్యారని అన్నారు. జీవో నెంబర్ 51 ప్రకారం ? 9500/- రూపాయలు జిల్లావ్యాప్తంగా కొన్ని గ్రామ పంచాయతీలో అమలు కావడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వేతనాలు పెండింగ్లో ఉండటం వలన కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు కడుపులో కాలుతూ జీతం చేస్తుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలనే నిబంధనను అధికారులు తుంగలో తొక్కారు అన్నారు. ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ కార్మికులకు రెండు జతల బట్టలు,సబ్బులు,నూనెలు ఇవ్వాలని ఉన్నా ఇవ్వడం లేదన్నారు. రెండు లక్షల జీవిత బీమా ప్రతి కార్మికునికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా యూనిట్ గా తీసుకొని కార్మికులందరికీ ఈఎస్ఐ,పీఎఫ్ అమలు చేయాలన్నారు. ఎలాంటి కారణాలు లేకున్నా అక్రమంగా కార్మికులను తొలగించారు. అలా తొలగించిన కార్మికులందరినీ తిరిగి నియమించుకోవాలని డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం అధికారులు యుద్ధ ప్రాతిపదికన గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే అందేటట్లు చర్యలు తీసుకోవాలని గంజిపేట రాజు కోరారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

**అక్షర విజేత ఖమ్మం**

మేము అసగా 1) కొట్టి దిలీప్, తండ్రి వెంకన్న, గుర్రాలపాడు, 2) జడ వినయ్ కుమార్, తండ్రి రాజు, గుర్రాలపాడు, 3) కొప్పుల మేఘనప్రియ, తండ్రి కాలేబు, ఖమ్మం వాస్తవ్యులము తమరికి విన్నవించుకొనునది- శ్రీమతి బి.లీలాబాయి, భర్త బి.లక్ష్మణ్ (ఇతను తమ శాకలో కామేపల్లి పోలీస్ స్టేషన్ యందు కానిస్టేబుల్ గా పనిచేయుచున్నాడు. వీరి కుమారుడు కూడా తమ డిపార్ట్మెంటులో రీసెంటుగా పోలీస్ కానిస్టేబుల్ గా సెలక్ట్ అయి ట్రైనింగులో వున్నాడు). యస్.బీ.ఐ.టి. కాలేజ్ రోడ్, ఖమ్మం పట్టణ వాస్తవ్యరాలు మమ్ములను, మా లాంటి ఇంకొందరు నిరుద్యోగులను ప్రభుత్వ శాఖలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి, మా ముగ్గురి నుండి ఒక్కొరి దగ్గర రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు) లు చొప్పున మొత్తంగా రూ.9,00,000/-లు నాలుగు నెలల క్రితం తీసుకొని యున్నారు. వెంటనే ఉద్యోగాలు ఇప్పిస్తామని భార్యాభర్త ఇరువురు కలిసి మమ్ములను నమ్మించి మా నుండి డబ్బులు తీసుకొని యున్నారు. కాని నేటికి నాలుగు నెలలు గడిచినప్పటికి మాకు ఏవిధమైన ఉద్యోగం కల్పించలేదు. వారి ఇంటి చుట్టూ తిప్పించుకుంటూ మాయమాటలు చెపుతూ కాలయాపన చేయుచున్నారు. మేము గట్టిగా కోరగా దొంగ ఆర్డర్ కాగితాలు మాకు ఇచ్చి మోసం చేసియున్నారు. మేమందరము గట్టిగా నిలదీయగా మాకు వారంలో కొంత మొత్తం ఇస్తామని చెప్పియున్నారు కానీ నేటి వరకు ఇచ్చియుండలేదు. కావున దయగల తమరికి విన్నవించుకొనునది, మేము డిగ్రీలు చదువుకొని ఏవిధమై ఉపాది దొరకక, తప్పని సరి పరిస్థితులలో వారి మాయమాటలు నమ్మి, ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో, వారు కోరిన డబ్బు చెల్లించినప్పటికి మాకు ఉద్యోగాలు ఇప్పించకుండా, దొంగ ఆర్డర్స్ ఇచ్చి, మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వకుండా అన్యాయం చేసిన పైన తెలిపిన శ్రీమతి బీ.లీలాబాయి మరియు అతని భర్తపై కఠిన చర్యలు తీసుకొని, మానుండి వారు తీసుకున్న డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయగలరని కోరుతూ ప్రార్థించుచున్నాము.




## సమన్యాయం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే

**- కొనియాడిన బీసీ నేత ధనుంజయ నాయుడు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సమన్యాయం కోసం జ్యోతిరావు పూలే నిరంతరం శ్రమించాడని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కొనియాడారు.

సూర్యపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్ సి,ఎస్ టి మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీనులి మాట్లాడుతూ.... సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలోనే సామాజిక రుగ్మతలపై పోరాడినాడని ముఖ్యంగా బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరుగుతున్న ఆ రోజుల్లో బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా వితంతువుల పునర్వివాహానికి బాటలు వేశాడని, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడమే భారతదేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహానుభావుడు అని గుర్తు చేశారు సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడు అని అణగారినవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు.. స్త్రీ స్వేచ్ఛ సాధకుడు.. సత్యశోధక్ స్థాపకుడు అని ఆయన అన్నారు. సమాజంలో కుల వివక్షత పై అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మరియు మహిళలకు విద్యాభ్యాసం కల్పించడంలో దేశంలోని ఆదర్శవంతమైన పాత్ర పోషించాడని ఆయన గుర్తు చేశారు సమాజంలో



సగభాగమైన మహిళలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రభుత్వాలు అండగా ఉండడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి యువజన విభాగం మండల అధ్యక్షుడు యల్లబోయిన సింహాద్రి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ బుద్ధా సంతోష్ బొల్లం అశోక్,వినయ్- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మా పేదలకిపత్రికలుఅంటేనమ్మకం జర్నలిస్టుల అంటే గౌరవం

**-ఏడేళ్ల ప్రత్యక్ష పేదల పోరాటం మంచినీళ్ళు , కరెంట్ ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు అమలుకు నోచుకోలేని పరిస్థితి.**

**-పేదలను బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరిస్తూ ఇష్టమైన అభూత కల్పిత రాతలు.**

**-పేదల దగ్గర కోట్ల రూపాయలు దండుకున్నారని రాసిన ఒక పత్రిక రాతలను వెనక్కి తీసుకోవాలి.**

అక్షర విజేత ఖమ్మం:

స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా పరిధిలోని అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీలో గత ఎనిమిదేళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన 100 గజాల ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేద కుటుంబాలవారు న్యాయమైన పోరాటం చేసుకుంటున్న క్రమంలో హైకోర్టు ఉత్తర్వులు మంచి నీరు , కరెంట్ మొదలగు సౌకర్యాలు కల్పించమని , వాటి ఆధారంగా స్థానిక కలెక్టర్ ,

రెవెన్యూ , మున్సిపాలిటీ , విద్యుత్ అధికారులను అనేక దఫాలుగా కలిసిన సహాయం అందకపోగా , వందలాది కుటుంబాల ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ ఒకొక్కకుటుంబం నుండి కొంత కొంత డబ్బులు ఆర్థికసాయం కూడబెట్టుకొని కాలనీలోని ప్రజల స్వంత డబ్బులతో మంచినీరు , కరెంట్ సమస్యలను కొద్దిగా తీర్చుకొని జీవన్మరణ పోరాటం చేస్తున్న కాలనీవాసులపై నిర్భందాలు కేసులు , జైళ్ళు జీవితాలు గడుపుతూ మా బ్రతుకులు మేము పోరాడుతూ జీవిస్తున్నాము . ఈ వ్యవస్థలో పత్రికలు అంటేనే పేదల జీవితాలను వారు పడుతున్న బాధలను సమాజానికి తెలియజేస్తూ పేదలపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీసే నిజాన్ని చూపుతూ పేదప్రజలకు అండగా ఉండేవారు అసలైన జర్నలిస్టులు . కానీ ఓ పత్రిక రిపోర్టర్ ఈనెల 08-11-2024 నుండి నాలుగైదు రోజులుగా పత్రిక ముఖంగా రాసిన



వ్యాఖ్యలు ఇది నిరాధారమైనవని , రియల్ ఎస్టేట్ వాళ్ళ అండతో, మరియు శత్రువు విచ్ఛిన్నకుల దన దాహానికి లోబడి , వినోబా నవోదయ కాలనీలో గౌరవంగా బ్రతుకుతున్న మాపై కుట్రపూరితంగా పేదప్రజలను నాయకులు కోట్లరూపాయలు కొల్లగొడుతున్నారని పత్రికలో ప్రచురిస్తే మా పత్రిక పట్టణంలో ప్రాచుర్యం పొందుతదని భావించి డబ్బుల కొరకు దిగజారి అసత్యపు రాతలు రాసి , పేదలు కష్టపడి పోరాడుతున్న ఇండ్ల స్థలాలపై ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడు . జర్నలిజం అంటే నిజాన్ని నిక్కచ్చిగా రాయాలంటే ప్రదేశం పైకి వచ్చి ప్రజలను కలసి వారు పడుతున్నా బాధలను స్వయంగా తెలుసుకొని వారికి హక్కులు ఉన్నాయా లేవా అని నిజాన్ని లోతులోకి వెళ్లి అసలైన న్యాయాన్ని సమాజానికి తెలియజేసి న్యాయ%శీ% వైపు నిలబడే వారు నిజమైన జర్నలిస్టు . కానీ ఈ పత్రికను నడిపే వ్యక్తి కొందరి వ్యక్తుల దగ్గర అనుకూలంగా మాట్లాడుకొని అవి ఆధారాలుగా చేసుకొని , విషయాల పట్ల లోతైన అవగాహన లేకుండా. విచక్షణ కోల్పోయి , రియల్ ఎస్టేట్ , భూకబ్జాదారులు ఇండ్లస్థలాల పోరాటం విచ్ఛిన్నం చేయాలనుకునే వారి యొక్క మాటలు ఏకపక్షంగా నమ్మి రాయడం ఇది ముమ్మాటికి దుర్బుద్ధికి పాల్పడటమే . వేలాది మంది పేదలు ఇండ్ల స్థలాలు లేకుండా ఎన్నో ఏళ్లుగా ఉండి , ఈనాడు భూదాన భూమిపై పోరాడి సాధించుకొని మా బ్రతుకులలో కరెంట్ , నీళ్ళు లేక ఏడేళ్లుగా బ్రతుకుతూ బాధలు పడుతున్నా ఈ స్థాయి నిజాలు తెలుసుకోలేని ఈ రిపోర్టర్ ఇన్నాళ్లు జాడలేని ఈ పత్రిక ఈ రోజు వచ్చి డబ్బులు దండుకున్నారంటూ , భూదాన భూమిలో అక్రమంగా ఎలా ఉన్నారంటూ ఇలాంటి అభూత కల్పిత రాతలు రాసి బ్రతికే ఇలాంటి వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకొవాలని మరియు ఈ "పీపుల్స్ డైరీ"పిడిఎఫ్ పత్రికను రద్దు చేయాలని , ఈ అబద్ధపు రాతలు నమ్మవద్దని , అలాగే శ్రమజీవులు , బడుగు బలహీన వర్గాలు పేదల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విలేఖరిపై పేదప్రజలు మండిపడుతున్నారు . వినోబా నవోదయ కాలనీ పేదకుటుంబాల వారికి అవసరమైన మంచి నీరు , కరెంట్ సదుపాయాలు కల్పించాలని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లూరి కృష్ణ , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సభ్యులు కామ్రేడ్ కొప్పెర వెంకన్న , సభ్యులు రాములు , మాధవరావు , గంగమ్మ , సోమయ్య , లింగమూర్తి , శ్రీనివాస్ , పిచ్చమ్మ మరియు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు .

# మతం మారితే రిజర్వేషన్లు కట్ సుప్రీం కోర్ట్ సంచలన తీర్పు

**-బాప్టిజంతీసుకున్నాకహిందువుగా గుర్తింపు కొనసాగించలేరు.**

అక్షర విజేత ఖమ్మం:

మతం మారడంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. 'రిజర్వేషన్ల కోసం మతం మార్చుకోవడం రాజ్యాంగాన్ని మోసగించడమే'నని తేల్చిచెప్పింది.దీంతో ఉద్యోగాల రిజర్వేషన్ల కోసం మతం మారిన వారికితీర్పుఝులక్ఇచ్చినట్లయింది.హిందూ మతంలో ఉండి వివక్ష ఎదుర్కొంటున్న వెనుకబడిన, అణగారిన కులాలకు చెందిన వారి ఉన్నతి కోసం రిజర్వేషన్లను ప్రవేశపెట్టారు. వారి కట్టుబాట్లు, వారి ఆచార వ్యవహారాల ఆధారంగా తరాలపాటు వివక్ష ఎదుర్కొంటున్న వారికి రిజర్వేషన్లు అనే వరాన్ని రాజ్యాంగం అందించింది. ఎవరి మధ్య కూడా అసమానతలు లేకుండా ఈ రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉంది. 'మతం మారితే కులం పోతుందని,' దాని ఆధారంగా వచ్చే రిజర్వేషన్ కూడా వర్తించదని నిబంధన పెట్టారు.దేశంలో రిజర్వేషన్లతోపాటే ఈ నిబంధన సైతం అమలులోకి వచ్చింది. చాలా మంది మతం మార్చుకున్నప్పటికీ, అధికారికంగా హిందువులుగానే కొనసాగుతూ రిజర్వేషన్ఫలాలుపొందుతున్నారు. హిందూ మతంలోనే ఉంటున్న తమకు వీరివల్ల నష్టం కలుగుతోందని ఆ సామాజిక వర్గం వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. దళిత క్రైస్తవులనూ ఎస్సీలుగా గుర్తించాలనే డిమాండ్లూ ఉన్నాయి.ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మరింత క్లారిటీ వచ్చినట్లయింది. మతంపై నమ్మకంతో మారితే తప్పులేదని చెప్పింది. బాప్టిజం తీసుకున్నాక హిందువుగా గుర్తింపు కొనసాగించలేరని సూచించింది.హిందూమతాన్ని ఆచరిస్తుండడంతో ఉద్యోగంలో కోటా కోస తనకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని తమిళనాడు యువతి సెల్వరాణి వేసిన కేసును మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. దానిని సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఆ తీర్పు సరైందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒక కులం కోటాలో ఉద్యోగం పొంది.. ఆ తరువాత



మతం మారితే వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని గతంలో మద్రాసు హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. భారతీయార్ విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న అక్రమ నియామకాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. ఓ ఉద్యోగి ఒక కులానికి కేటాయించిన కోటాలో ఉద్యోగం పొంది.. ఆ తర్వాత మతం మారితే ఉద్యోగం నుంచి తొలగించాలని ఖరాఖండిగా చెప్పింది. వారికి ఉద్యోగంలో కొనసాగే హక్కు ఉండదని చెప్పింది.

# సంక్షేమ హాస్టల్స్ లో ప్రతి రోజు ఆహారాన్ని పరిశీలన చేయాలి...

**-మెనూ ప్రకారం ఆహారం అందించాలి....**

**-సంక్షేమ భవనాల మైనర్ రిపేర్స్ వెంటనే పూర్తి చేయాలి.....**

**-హాస్టల్స్ లో అందరు క్రమశిక్షణ తో మేలగాలి.....**

**-కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్...**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ రోజు ఐడిఓసి సమావేశ మందిరం నందు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రీ పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోకలెక్టర్ తేజస్ మాట్లాడుతూ వసతి గృహాల సంక్షేమ అధికారులు స్థానికంగా ఉంటూ ప్రతి రోజు హాస్టల్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని , విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, త్రాగునీరు ఫిల్టర్ చేసి అందించాలని, మిషన్ భగీరథ నీరు వచ్చే హాస్టల్స్ నందు లీకేజీ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాలలో ఉన్న హాస్టల్స్ నందు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే రిపైర్స్ చేయించాలని, అలాగే ప్రైవేటు భవనాల్లో రిపేర్స్ ఉంటే యజమానితో చెప్పి చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు భోజనాలు, టిఫిన్స్ తయారు చేయు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట తయారు చేసే మహిళలు చేతులను, వంట పాత్రలను శుభ్రంగా డిటర్జెంట్ తో కడగాలని, బియ్యం లో పురుగులు లేకుండా చూసుకోవాలని వంటలలో వాడు సరుకులు గడువు తేదిని పరిశీలించి వాడాలని, వంటలకు ఉపయోగించు నీరు బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలని, ఆహారాన్ని తయారు చేశాక ఫుడ్ కమిటీ వారు క్వాలిటీ, మెనూ ప్రకారం ఉన్నదా లేదా అని రుచి చూసి చూడాలని కలక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్ గదుల కిటికీల తలుపులు మంచిగా ఉండాలని వాటికి మెస్సు జాలీలు అమర్చుకోవాలని, ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలక్టర్ తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా




వ్యవహరించిన చందుపట్ల వార్డెన్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నందు ర్యాగింగ్ సమస్య లేకుండా చూసుకోవాలని, ప్రతి హాస్టల్ నందు ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నందు మైనర్ రిపేర్లు నిమిత్తము ఒక లక్ష రూపాయలు కేటాయించు చున్నానని, వెంటనే రిపేర్లు చేయించుకోవాలని హాస్టల్ వార్డెన్ లను ఆదేశించారు. మిగతా హాస్టల్స్ అనగా ఎస్సీ ఎస్టీ సొంత భవనాలకు బడ్జెట్ కేటాయింపులు జరిగిన వాటికి రిపేర్లు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలేక్టర్ పి. రాంబాబు,ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య జిల్లాలోని ప్రీ, పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్,జరగబోయేదీక్షధివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

అక్షర విజేత పెబ్బేరు

పెబ్బేర్ లొ29.11.2024 ఉదయం 10.00గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షాధీవాస్ గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జరుగుతుంది.2009 నవంబర్29న, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకొనుటకు ఆనాడు మాజీ సీఎం,కౌల కుంట్ల చంద్రశేఖర్ రావుచేసిన దీక్షను, ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి తారక రామారావు ఆదేశానుసారంగా

వనపర్తి నియోజకవర్గ కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నాగవరం దగ్గర రేపు29,11,2024 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్రటిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమం ఉంటుంది ఇట్టి కార్యక్రమానికి ఇన్చార్జిగా యాదాద్రి భువనగిరి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొంటారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్-పర్సన్, వైస్-చైర్మన్, కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు,మార్కెట్ చైర్మెన్ లు,వైస్ చైర్మెన్ లు,డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మెన్లు,వైస్ చైర్మెన్లు,డైరెక్టర్ లు, మాజీ %వీ్రూా, ్ూ.ఎ.జ% మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బిసి,యస్సి,యస్టి,మైనారిటీ, మహిళా, యూత్, రైతు,కమిటీల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు,వివిధ కమిటీల అధ్యక్షులు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని మనవి. వి.దిలీప్ కుమార్ రెడ్డి,వనం రాములు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ, మండల అధ్యక్షులు,వనపర్తి నియోజకవర్గం.

# గిరిజన గురుకుల వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ తెలిపారు.



అక్షరవిజేత,కంగ్టి :

కంగ్ట మండల కేంద్రంలోని గిరిజన గురుకుల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచడం అవసరమని అన్నారు. వసతి గృహ నిర్వహణలో అవసరమయ్యే సామాగ్రిని ఎప్పటికప్పుడు సమకూర్చుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ కుమార్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారు.

# వేయి సభ్యత్వాలను నమోదు చేసిన మాధవ్ గౌడ్



అక్షర విజేత తిరుమలాయపాలెం

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లాలో చేపడుతున్న సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ అనుబంధ ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ్ గౌడ్ 1000 సభ్యత్వాలను నమోదు చేశారు. ఖమ్మం నగరంలోని 49 55 57 డివిజన్ల లో ఈ సభ్యత్వాలను మాధవ్ గౌడ్ పూర్తి చేశారు. దీనితో 10 క్రియాశీలక సభ్యత్వాలను చేర్పించినట్లయింది. ఇంత వేగంగా ఖమ్మం జిల్లాలో వేయి సభ్యత్వాలను నమోదు చేయడం విశేషంగా భావిస్తున్నారు. పలువురు రుద్ర గాని మాధవ గౌడ్ ను అభినందనలు ప్రకటిస్తున్నారు. పూర్తిచేసిన సభ్యత్వాల వివరాలను భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ స్టేట్ కోఆర్డినేటర్ తాండ్ర వినోద్ రావు పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , ప్రాథమిక ఎన్నికల రిటర్నింగ్ జిల్లా అధికారి ఒక్క లంక సుబ్రహ్మణ్యం , పార్టీ అసెంబ్లీ కన్వీనర్ , టూ టౌన్ ప్రాథమిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి అల్లిక అంజయ్య , టూ టౌన్ మండల నాయకులు జ్యోతుల యుగేందర్ లకు రుద్ర గాని మాధవ్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సోమగాని ఎల్లారావు , బోయినపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో సదరం సర్టిఫికెట్, అప్లై కోసం తెలంగాణ రాష్ట్రం ప్రకటన

అక్షర విజేత పెబ్బేర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా వికలాంగులకు సదరం సర్టిఫికెట్ కొరకై అప్లై చేసుకొనుటకు సదరం ఆన్లైన్లో ఓపెన్ అయింది నూతన వికలాంగులు మీ ప్రాంతంలో ఉన్న మీ సేవ కేంద్రానికి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. పర్సన్ కి ఆధార్ కార్డు, పాస్ ఫోటో సైజు ఫోటో తీసుకొని పోవాలి.

## గురుకుల విద్యార్థి మృతి పట్ల అనేక అనుమానాలు..?



-గురుకుల విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి.

-విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి.

-విద్యార్థి సంఘాల నేతల డిమాండ్.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా మదనపూర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థి మృతిపై గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ని విద్యార్థి సంఘాల నేతలు కలసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ. పాఠశాలలో బుధవారం ఉదయం 9:30 గంటల సమయంలో అనుమానాస్పదంగా విద్యార్థి చనిపోయాడు. కానీ పాఠశాల సిబ్బంది విద్యార్థి ఉరేసుకొని చనిపోయాడని నిర్ధారించారు. కానీ విద్యార్థి మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థి మృతి పై తమరి ఆధీనంలో సమగ్రమైన విచారణ జరిపించి మృతికి కారకులైన అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం తరఫున 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరారు. వనపర్తి జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలు, హాస్టల్స్ లో తీవ్రమైన సమస్యలతో. కొనసాగుతున్నాయి. వీటికి కారణం పై అధికారులు సకాలంలో పర్యవేక్షణ చేయకపోవడం ఒకవేళ చేసిన నామమాత్రంగా చేసి రావడం జరుగుతుంది. కావున అధికారులు తప్పనిసరిగా వారానికి ఒకసారి బస చేసి విధంగా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. పవన్ కుమార్, జీవీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ నాయక్, పి డి ఎస్ యు నాయకులు గణేష్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు పరుశురాం, బిజివిఎస్ నాయకులు శివ నాయక్, బిఎస్ఎఫ్ నాయకులు రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మొగిలి, కుమార్, నీలోత్పల్, పి డి ఎస్ యు నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.


## సీఎం సహాయనిధి చెక్కు లబ్ధిదారునికి అందజేత



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును గురువారంఎర్రుపాలెం మండలం బనగిండ్లపాడు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఆశాజ్యోతి ఆమె భర్త వెంకటేశ్వరరావు కు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలంఅక్కిరెడ్డి చేతుల మీదుగా 15 వేల రూపాయలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, అంకమ్మ తల్లి ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి, రామన్నపాలెం మాజీ సర్పంచ్ తలపురెడ్డి రామిరెడ్డి, బెజ్జంకృష్ణ, తమ్మిశెట్టి నరసింహారావు, గాయం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నార్ణు

## పకడ్బందీగా ఇంటింటి సమగ్ర సర్వే డేటా ఎంట్రీ!



-ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్

అక్షర విజేత తిరుమలాయపాలెం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే డేటాను పకడ్బందీగా ఆన్లైన్ ఎంట్రీని చేపడుతున్నామని మండల అభివృద్ధి అధికారి ఎస్ కె సిలార్ సాహెబ్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో సర్వేలో జిల్లా మండల స్థాయి అధికారులు ఎనిమినేటర్లు గా నియమించగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు సర్వేలో నిమగ్నమై మండల పరిధిలోని 40 గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో 22 వేల 328 కుటుంబాలను గుర్తించగా సుమారు 20 రోజులపాటు ప్రతి ఇంటికి తిరిగి కుటుంబ వివరాలను పొందుపరిచారు. ఇంటింటి సమగ్ర సర్వేను ఇప్పుడు పకడ్బందీగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో డేటా ఎంట్రీని చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక ఇస్తూ ఇప్పటివరకు 25 శాతం డేటా ఎంట్రీ జరిగిందని ఆయన తెలిపారు. ఇంటింటి సర్వే ఆన్లైన్ డేటాను ఎనిమినేటర్లు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు దగ్గరుండి చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి





అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి ప్రాపర్టీ నేరాల నియంత్రణకు, ట్రాఫిక్, బహిరంగ సభలు, జాతరలలో పోలీస్ నిఘా కోసం అత్యంత సాంకేతిక పరిజ్ఞాన తో కూడిన డ్రోన్ వ్యవస్థ ఏర్పాటు నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లా లో ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, విచారణ/దర్యాప్తు పూర్తి అయిన కేసులలో నిందితుల అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పి నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ల వారిగా గత నెలలో నమోదు అయిన కేసులు, యు ఐ లో ఉన్న కేసులను పరిశీలించారు. అందుకు సంబంధించి కేసు దర్యాప్తు లో పారదర్శకంగా విచారణ చేపట్టాల్సిన అంశాల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యు ఐ లో ఉన్న కేసులలో త్వరగా విచారణ చేపట్టి కోర్టు లలో చార్జ్ షీట్ వేసి త్వరగ సి సి కోర్టు క్యాలండర్ నెంబర్ లు పొందాలని సూచించారు. ఆయా కేసులలో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చెయ్యాలని, మనోపాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో 6 గురికి జైలు శిక్ష పడినందున అందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీ గా చర్యలు చేపట్టాలని , సరి హద్దు రాష్ట్రాలలో ప్రాపర్టీ నేరాల గ్యాంగ్ లకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ సేకరించి ఆ దిశ గా కేసుల చేదన పై దృష్టి పెట్టాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లకు కొత్త సిబ్బంది వస్తున్నందున బీట్ గస్తీ ల సంఖ్య పెంచి ఎట్టి పరిస్థితుల్లో ప్రాపర్టీ నేరాలు జరుగకుండ పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రాపర్టీ సంబంధిత కేసులలో ప్రత్యేక కార్యాచరణ తో కేసులను ఛేదించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో సి సి కెమెరాలు ఉండాలనీ , పని చెయ్యని వాటిని పునరుద్ధరించాలని సూచించారు. నమోదు అయిన కేసులలో నిందితుల అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ యు ఐ కేసులలో పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టు లో చార్జి షీట్ వెయ్యాలని సూచించారు. జిల్లా లో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసుల వివరాలు పరిశీలించారు. ఇట్ అండ్ రన్ కేసులలో మిగిలిన కేసులలో ట్రెస్ ఔట్ కానీ వాహనాలను గుర్తించి కేసులను చేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో గౌరవం తో మెలిగేలా రిసెప్షన్ సిబ్బంది కి ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని, కోర్టు అధికారులతో రోజు మాట్లాడుతూ కోర్టు లో సంబంధిత కేసుల వివరాలు అప్డేట్ అవుతూ ఉండాలనీ సూచించారు. ఈ నెల 30 వ తేదిన మహబూబ్ నగర్ లో జరిగే రైతు అవగాహన సభకు పోలీస్ బందోబస్తుకు సంబందించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎం టీ సెక్షన్ లో వెహికల్ మెంటనెన్స్, డ్రైవింగ్ లో మంచి ప్రతిభ కనబరచిన ధరూర్ వెహికల్ డ్రైవర్ జగన్, ఆలంపూర్ సర్కిల్ ఆఫీస్ డ్రైవర్ రవీందర్ రెడ్డి లకు క్యాష్ రివార్డ్ అందజేశారు. జిల్లా లో అత్యాధునిక డ్రోన్ కెమెరా వ్యవస్థ తో పోలీస్ నిఘా జిల్లా లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన%శీ% తో



కూడిన డ్రోన్ కెమెరా వ్యవస్థ ద్వారా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రాపర్టీ నేరాలు జరుగకుండా నిఘా ఉంచడం, అక్రమ రవాణా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై నిఘా ఉంచడం మరియు భారి బహిరంగ సభలు, జాతరలు, ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు, నిమజ్జనం ను పర్యవేక్షించడం కోసం డ్రోన్ కెమెరా వ్యవస్థ ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ, అందుకు సంబంధించి ప్రత్యేక సిబ్బందిని నియమించడం తో పాటు తగిన ఏర్పాట్లు పూర్తి చెయ్యడం జరిగిందనీ అన్నారు. పగలు, రాత్రి సమయాలలో కూడా ఏ ప్రదేశాన్ని అయిన 5 కిలోమీటర్ల రేడియస్ వరకు, నేరుగా అయితే 15 కిలోమీటర్ల వరకు క్లియర్ గా చూపించగలుగుతుందని, ఇతర సి సి కెమెరాల మాదిరి కేసులలో ఎవిడెన్స్ కు ఉపయోగపడే విధంగా డ్రోన్ వ్యవస్థ ను ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ అన్నారు. అందుకు సంబంధించిన డ్రోన్ వ్యవస్థ పనీ తీరును జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలసీ పరిశీలించారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె.గుణ శేఖర్ డి. ఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్ , టాటా బాబు, ఆర్ ఐ వెంకటేష్, డీసీ ఆర్బీఎస్సై రజిత ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# సాయినాథ మందిరంలో సీసీ కెమెరాల ఏర్పాటు.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సద్గురు సాయినాథ ఏకశిలా మందిరము ఖానాపూర్ నందు గురువారం నూతనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సంఘ విద్రోహశక్తులు ఈ మధ్యకాలంలో దేవాలయాలపై చేస్తున్నటువంటి ఆకృత్యాలను అడ్డు కొట్టడం వేయడానికి పోలీసు శాఖ సూచనల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల దొంగతనాలు దేవాలయాల్లో జరిగేటువంటి అనేక దృశ్య శక్తుల ఆకృత్యాలను అడ్డుకోవడానికి వీలవుతుందని ఇబ్రహీంపట్నం ఎస్సై చంద్ర సింగ్ తెలిపారు. ఇటువంటి సీసీ కెమెరాలు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. స్వచ్ఛందంగా ప్రజలు వివిధ సంస్థలు, విద్యాసంస్థలు, కంపెనీలు ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ కూడా సామాజిక బాధ్యతగా పోలీసు శాఖకు సహకరించి ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతల నిర్వహణలో సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మందిర చైర్మన్ వేణుగోపాలరావు అభినందించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందిర నిర్వాహకులు ఆముదాల యాదగిరి, డొంకెని గోపి గౌడ్, ప్రేమలత, ఏఎస్ఐ జంగయ్య, భద్రమోని శ్రవణ్ కుమార్, నరేష్, అజయ్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, బాలరాజ్, రామకృష్ణ, జెట్టి శ్రీహరి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యం

-బిబిమాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:



వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించి, ప్రజల సమస్యలను సావధానంగా విని, సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా కొండా మురళీ మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని, ప్రజలకు ఏ సమస్యలున్నా నేరుగా పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని, అదేవిధంగా కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపదోచ్చినా కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ సందర్భంగా కొండా మురళీ మరోసారి స్పష్టం చేశారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు క్యాంపు కార్యాలయానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వస్తున్న సందర్భంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గురువారం నుంచి మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని కొండా మురళీ ప్రారంభించారు. ప్రజాసమస్యలు తెలుసుకొని అక్కడికక్కడ పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఆర్థికబలం లేక రాజకీయంగా మనం ఎదగలేకపోతున్నాం





**-మనలో ఎదుతున్న వారికి ప్రతి ఒక్కరు సహకరించాలి.**

**-సూర్యాపేటలో కొండ లక్ష్మణ్బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి**

**-తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కమర్తపు మురళి**

**-ప్రమాణస్వీకారం చేసిన పట్టణ ప్రాంత పద్మశాలి సంఘం నూతన కమిటీ**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

విద్యాపరంగా ఇప్పుడిప్పుడే పద్మశాలిలు అభివృద్ధిలోకి వస్తున్నప్పటికి ఆర్థికబలం లేక రాజకీయంగా ఎదగలేకపోతున్నామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో సూర్యాపేట పట్టణ ప్రాంత పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1921లో స్థాపించిన అఖిల భారత పద్మశాలి సంఘానికి అనుబంధంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ పట్టణ ప్రాంత పద్మశాలి సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంఘానికి 103 సంవత్సరాలు చరిత్ర ఉందన్నారు. సమాజంలో ఏ కుల సంఘం రాక ముందే మొట్ట మొదటిగా పద్మశాలి కులస్తులు సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు. పద్మశాలిలు ఇప్పుడు విద్యాపరంగా బాగానే ఉన్న ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఇందుకు మనం ఎంచుకున్న చేనేత వృత్తి కూడా కారణంగా చెప్పవచ్చన్నారు. పొద్దంతా పని చేస్తే నెలకు 12వేల రూపాయలు వస్తే అవి కుటుంబ పోషణకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక బలం లేక పోవడంతో రాజకీయంగా మనం ఎదగలేకపోతున్నామని గతంలో కంటే తక్కువగా ప్రస్తుతం ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ మాత్రమే ఉన్నారని అన్నారు. ఒక కులానికి చెందిన వ్యక్తి కౌన్సిలర్ ఉంటేనే అనేక రకాల పనులు అవుతాయని మనవాళ్ళు రాజకీయంగా ఎదిగినప్పుడే మన పనులు కావడంతో పాటు మన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అగ్రకులాలు ఆర్థికంగా బలంగా ఉండి ఎదుగుతుంటే ఆర్థిక బలం లేని మనం వెనుకబడిపోతున్నామన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు కులస్తులను ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీల సమస్యలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలిలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాటగా



తెలిపారు. అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొండ లక్ష్మణ్బాపూజీ విగ్రహ ఏర్పాటుకు తగిన సహకారం అందిస్తామన్నారు. అనంతరం తెలంగాణ పట్టణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మిట్టకోల సతీష్, ఉపాధ్యక్షులుగా కోట వీరయ్య, గంజి శ్రీనివాస్, తలిశెట్టి శ్రీనివాస్, మారుతి, ప్రధాన కార్యదర్శిగా ఎలె ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా పరకాల శ్రీనివాస్, కేతం వెంకన్న, పరకాల ప్రవీణ్, రెబ్బ శ్రీనివాస్, కోశాధికారిగా మిట్టకోల మధుబాబులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, మహిళా అధ్యక్షురాలు నక్కా రమాదేవి, నాగుల వాసు, జిల్లా కార్యదర్శి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద హేమలత, ఉద్యోగ సంఘం అధ్యక్షులు నగేష్, యువజన అధ్యక్షులు సిలివేరు సతీష్, ప్రధాన కార్యదర్శి ఎలె ప్రభాకర్, చేనేత విభాగం అధ్యక్షులు ముశం వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

# భావితరాలకు ఉపయోగపడేలా లయన్స్ సర్వీస్ సెంటర్ ను నిర్మించాలి

**- మాజీ ఎంపీగా రూ 5 లక్షల నిధులు ఇవ్వడం ఆనందంగా ఉంది**

**-లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవనాన్ని విశాలంగా నిర్మించి భావితరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని మాజీ రాజ్యసభ సభ్యులు లయన్ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. లయనిజం ఎంతో గొప్పదని సేవ చేసేందుకే లయాన్స్ క్లబ్ ను ఏర్పాటు చేయడమైందని అందులో సభ్యుడుగా ఉండటం నా అదృష్టం అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లయన్స్ సర్వీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో తాను పాల్గొనగా సెంటర్ చాలా చిన్నదిగా ఉన్నదనీ విశాలమైన నూతన భవనం నిర్మించాలని తన నిధుల నుంచి ఐదు లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మళ్లీ నా పదవి రెన్యువల్ అయితే మరో ఐదు లక్షలు కేటాయించే వాడినని దురదృష్టవశాత్తు నా పదవి రెన్యువల్ కాలేదన్నారు. అయినప్పటికీ నా శక్తి మేరకు లయన్స్ సర్వీస్ సెంటర్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి లయన్స్ సర్వీస్ సెంటర్ నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మీలా మహదేవ్, మిల వాసుదేవ్, లయన్స్ కంటి ఆసుపత్రి అధ్యక్షులు దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు కొండపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి వెంపటి శబరీనాథ్, కోశాధికారి మీలా వంశీ, లయన్స్ క్లబ్ సభ్యులు దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, దండూరి కృపాకర్, తోట శ్యాంప్రసాద్, పోలబోయిన నరసయ్య యాదవ్, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, బొమ్మగాని శ్రీనివాస్ తదితర సభ్యులు ఉన్నారు.

# బిజెపికుటుంబవనసమరాధన

అక్షర విజేత ఎర్రుపాలెం:

కార్తీకమాసంపురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు సారధ్యంలో రేమిడిచర్ల గేట్ సమీపంలోని మామిడి తోటలో గురువారం వనసమరాధన కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించారు. మధిరనియోజకవర్గ బిజెపి పార్టీ జిల్లా నాయకులు గల్లా సత్యనారాయణ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎర్రుపాలెం ఇన్చార్జిసిలివేరి సాంబశివరావు ఈ వన సమారాధన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ ఆధ్వర్యంలో కార్తిక మాసంలో అన్ని వర్గాల ప్రజలను కుటుంబ సమేతంగా కలుపుకొని ఈ వన సమరాధనా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నార. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు .దళిత బందు రెండో విడత అర్హులైన దళితులందరికి కూడా వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఎటువంటి చెరతులు లేకుండా 2 లక్షల రూపాయల లోపు రుణాలను రైతులకు రుణమాఫీ



వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కీలకమైనటువంటి రవాణా సదుపాయం మధిర నుండి జమలాపురం వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి ఆర్టిసి బస్సులను పునః ప్రారంభించాలని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్ కోరేది భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని తెలంగాణలో రాబోయే కాలంలో అధికారం బిజెపి పార్టీ దేనాని దీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పింగళి శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మధిర పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, చింతకాని మండల అధ్యక్షులు కొండ గోపి, సీనియర్ నాయకులు గడ్డం శ్రీహరి, జిల్లా మంకీ బాత్ కన్వీనర్ మరసకట్ల స్వర్ణకర్, మాజీ మండల అధ్యక్షులు బాడిస అర్జున్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పగడాల నాగేంద్రబాబు,కత్తి రవికుమార్, రామకృష్ణారెడ్డి, కన్నా రామకృష్ణ, మల్లయ్య, వేల్పులమోహన్రావు, కందుకూరు కృష్ణయ్య, నాగేశ్వరరావు, మల్లెల మోహన్రావు, కొమ్మునేని కృష్ణారావు, కృష్ణారెడ్డి ,మిర్యాల వెంకటేశ్వరావు, జనసేన నాయకులు మిరియాల నాగేశ్వరావు, హేమ ఏడుకొండలు, కొల్లి నాగేశ్వరావు, దిద్దుకురి హనుమంతరావు, కోటపాడి ధర్మారావు,దివ్వల రమ, నాయనిప్రసన్న, లక్కిరెడ్డి సత్యవేణి తదితరులు బిజెపి అనుబంధ సభ్యులు ఈ మనసంరాధనలు పాల్గొన్నారు

# సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ రైతన్నలకు వరం.. బండారు

అక్షర విజేత ఎర్రుపాలెం:



తెలంగాణలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర తో పాటు సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ గా రైతన్నలకు ఇస్తామని హామీ ఇచ్చినట్లుగానే వారి ఖాతాలో నగదు జమచేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రతి ఒక్క హామీని నెరవేర్చే విధంగా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రైతులకు ఒక్కొక ఎకరానికి 10 నుంచి 15 వేల రూపాయలు అదనం బోనస్గా చెల్లించడం వలన రైతుల మొఖాల్లో ఆనందం వెల్లువిరిసిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎర్రుపాలెం మండలంలో పదివేల ఎకరాల్లో మాగాణి సాగుచేయగా అందులో రెండు వంతుల 7 వేల ఎకరాల పై చిలుకలు సన్న రకం వరిధాన్యం సాగు చేయడం జరిగిందని ఈ బోనస్తో ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూర్చినట్లు అయిందని స్పష్టం చేశారు. రైతులకు ఆర్థికంగా బలం చేకూర్చినట్లు అయిందని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ,రైతులు పక్షాన ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు

# రైతు సదస్సు బయలు దేరిన పెబ్బేర్,రైతు సోదరులు



**-జెండా ఊపి బస్సు ప్రారంభించిన**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని**

అక్షర విజేత పెబ్బేర్

మార్కెట్ యార్డ్,పెబ్బేరు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి 3 రోజుల పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రైతు సదస్సుకు వెళ్లే రైతుల నిమిత్తం పెబ్బేరు మండల వ్యసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సు ను పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని పండేశ్వర్ రెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు, మండల రైతు సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా



అక్షర విజేత, మహాదేవపూర్:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంగా మారిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈరోజు వరకు 51 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వివిధ కారణాల వల్ల మరణిస్తే కనీసం ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని గురుకుల విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తూ తమది పేదల ప్రజల ప్రభుత్వమని అధికార పార్టీ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యాశాఖను తన దగ్గరే ఉంచుకున్న ముఖ్యమంత్రి కి సోయి ఉందా లేదా అని ప్రశ్నించారు వెంటనే ప్రభుత్వం స్పందించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రఘు, సాయి ,వరుణ్, విష్ణు,రంజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు...

# స్వయం కృషి..పట్టుదల,కు మారుపేరు..శ్రీనివాస్.రాథోడ్.

**-అంచెలంచెలుగా ఎదుగుతూ..**
**అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తూ..**
**-మూవీ ఆర్టిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షుడు గా నియామకం.**
**-మూవీ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలలో మూడు దఫాలుగా ఓటమి ఎరుగని రాథోడ్.**
**-సినిమా రంగంలో.... బోనకల్ కు స్థానం.**
**-సినీ రంగంలో రాణిస్తున్న బోనకల్ మండల వాసి..**

అక్షర విజేత బోనకల్ :

సినిమాలు చూడని వారు,సినిమా రంగం గురించి తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు...ఆహ్లాదకరం కోసం సినిమాలు చూడటం,సినిమాలో కదానాయకి నాయకులకు అభిమానించడం,మనం నిత్యం చుస్తూ ఉంటాం..మనకు నచ్చిన కదానాయకుడిని ఒక్క సారైనా కలవాలని, వారితో ఫోటో దిగాలని చాలామంది ఆశ పడుతూ వుంటారు.అంతటి ప్రాధాన్యత కలిగినా సినిమారంగంలో నటించే అవకాశలు కోసం చాలా మంది ఎదురుచూస్తు వుంటారు.అలా చిన్నప్పటి నుండి సినిమా రంగంలో రాణించాలని తన కన్న కలలను స్వయంకృషి, పట్టుదల తో సాధించి సుమారు 14 సంవత్సరం లు నుండి సినీరంగంలో తన ప్రస్థానాన్ని కోనసాగిస్తున్న.. బోనకల్ కు చెందిన శ్రీనివాస్ రాథోడ్ పై అక్షర విజేత ప్రత్యేక కథనం...బోనకల్ గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాస్ ( శ్రీనివాస్ రాథోడ్) కు అందరిలాగానే సినీ కలల ప్రపంచంలో విహరించాలని చిన్నప్పటినుండే కలలు కనేవాడు. కానీ తన తన కలలను నిజం చేసుకో వాలని తనకున్న పరిచయాలు ద్వారా హైదరాబాద్ వెళ్లి టీవీ సీరియల్స్ తో పాటు కొన్ని సినిమాల్లో కూడా నటిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు.అంతేకాకుండా తెలంగాణ మూవీ %ఽ% టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో ఒకసారి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రెండుసార్లు ఉపాధ్యక్షులుగా కూడా గెలిచి ఇంతవరకు మూవీ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలలో రాథోడ్ ఓటమి లేకుండా గెలుపే లక్ష్యంగా కొనసాగుతూ... బోనకల్ పేరును హైదరాబాద్ మూవీ ఆర్టిస్ట్ యూనియన్ లో పలికే లాగా చేసిన ఘనత శ్రీనివాస్ రాథోడ్ కి దక్కుతుంది.తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో ఫౌండర్ మెంబర్ గా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ.... యూనియన్ కు అనేక సేవలు అందిస్తూ... యూనియన్ సభ్యులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేనున్నాను అంటూ... ముందుకు సాగుతున్నాడు రాథోడ్.. అందుకనే మూడు దఫాలుగా తిరుగులేని గెలుపులను తను సాధిస్తూ సినిమా రంగంలో పయనిస్తూ... ఎంతోమంది సీనియర్ ఆర్టిస్టులు చెయ్ ప్రశంసలు అందుకుంటూ... సినీ ఇండస్ట్రీలో ఎన్నో అవార్డులను సైతం ఆయన అందుకున్నారు.... తను సాధించిన విజయాల గురించి శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి మనిషి కృషి పట్టుదల తో సాధిస్తే తను అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తనకు సినీ రంగంలో అనేకమంది పరిచయస్తులు ఉన్నారని, ఎంతోమంది సర్కిల్ ద్వారానే తాను సినీ






ఇండస్ట్రీలో ఉండగలుగుతున్నానని, తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సభ్యులు తనకు మద్దతు చేయటం వలనే మూడు దఫాలుగా మూవీ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందానని, నన్ను గెలిపించిన యూనియన్ సభ్యులకు అందుబాటులో ఉంటానని అలాగే.. బోనకల్ మండలం కు చెందిన ఆసక్తి గల యువతి యువకులకు సినిమా రంగంలో వివిధ శాఖల్లో పని చేయడానికి అవకాశాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గురునానక్ ఉచిత హెూమియో వైద్యాలయం ప్రారంభం.





**-చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు.**
**-గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో చుట్టు ప్రక్కల గ్రామ ప్రజల వైద్య సదుపాయం కోసం శాశ్వత ఉచిత వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇబ్రహీంపట్నం మునిసిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు విచ్చేసి వైద్యశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కళాశాల విద్యార్థులు స్థానిక ప్రజానీకాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఉచిత హెూమియోపతిక్ వైద్యశాలను ప్రజల సౌకర్యార్థం ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని సంఘసేవకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న గురునానక్ విద్యాసంస్థల యాజమాన్యానికి ఆమె అభినందలు తెలుపుతూ సమాజంలో ఆరోగ్య సాంకేతికత, వైద్య సేవలు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, హెూమియో విద్యార్థులు సంఘసేవతో పాటు మానవ దృక్పతంతో వైద్యసేవలు అందించాలని పిలుపునిస్తూ హెూమియోపతిక్ చికిత్సలు అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే సామర్థ్యం ఉంటుందని స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిస్తు అలాగే సంబంధిత వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. గౌరవ అతిధులుగా మునిసిపల్ కమీషనర్ రవీంద్ర సాగర్, పవన్ సాయి హాస్పిటల్ డైరెక్టర్స్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్, ప్రియదర్శిని ఇతర స్థానికులు పాల్గొని ప్రజల సమగ్ర ఆరోగ్యం కోసం ఈ వైద్యశాల కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురు నానక్ యూనివర్సిటీ కులపతి గగన్ దీప్ సింగ్ కోహ్లీ, విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ గురు నానక్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ హెచ్ ఎస్ సైని తమ సందేశంలో యాజమాన్యం ద్వారా స్థానిక ప్రజల కోసం ఈ యొక్క ఉచిత వైద్యశాలను ప్రారంభించామని ఈరోజుల్లో పేదరికం వల్ల ఎంతో మంది మందులు కొనుక్కునే పరిస్థితి లేదని, ప్రజలందరూ వైద్యసేవలను మందులను ఉచితంగా అందుకోవాలని సూచిస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని ఇంకా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళతామని ఇబ్రహీంపట్నంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు కూడా హెూమియో వైద్యాన్ని విస్తరింప చేస్తామని ప్రధానంగా దీర్ఘకాలిక పీడితులకు, చర్మ సంబంధిత వ్యాధులు, కంటి



సమస్యలు, శ్వాస, గుండె, కీళ్ల సంబంధిత వ్యాధులు, స్త్రీ సంబంధిత సమస్యలు ఇతర సాధారణ ఆరోగ్య సంబంధిత సమస్యల పట్ల చికిత్సలు అందించబడతాయని హెూమియోపతిక్ వైద్యం ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తుందని ఈ వైద్యశాలలో అన్ని సేవలు ఉచితంగా అందించబడతాయి, కాబట్టి అందరికీ సులభంగా అందుబాటులో ఉంటాయని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారాలు పొందేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక బి వై, ఇతర వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొని రోగులను పరీక్షించి వారికి ఉచిత మందులను సూచనలను చేయడం జరిగింది.

# దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్..

అక్షరవిజేత, దేవరకొండ రూరల్

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిలోద్ధరణ, అణగారిన వర్గాల,అభ్యున్నతి కోసం భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు, సామాజికవేత్త, సంఘసంస్కర్త అని కొనియాడారు. నేటి యువత సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలు సంఘటితమై సామాజిక న్యాయం రాజ్యాధికారం కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల ఐక్యమై ఉద్యమించి రాజ్యాధికారం దిశగా నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చోల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి, లావుడియా భాష నాయక్ ,తోటపల్లి శీను, లైబ్రరీ శారద,గుద్దేటి సైదులు,పున్న వెంకటేష్, రాసమల్ల నాగయ్య, మునిసి సత్యం, రామావత్ మోతిలాల్,



నాయని బ్రాహ్మణ సంఘం నాయకులు లింగంపల్లి గోవిందు,కానుగుల మధు, కానుగుల యాదయ్య,గోలు మల్లయ్య, లింగంపల్లి రమేష్, యువతి,యువకులు పాల్గొన్నారు.

# వామ్మో చలి..పెరుగుతున్న చలి తీవ్రత

## -జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు.

అక్షర విజేత పెబ్బేర

పెబ్బేర్,లో రోజు రోజుకు చలి పంజా విసురుతోంది. వేకువజాము మొదలు దట్టమైన పొగమంచు కమ్ముతోంది. స్వెటర్లు వేసుకున్నా వణకాల్సిందే. జిల్లాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15.6 డిగ్రీలకు చేరింది. గత పది రోజుల్లో వాతావరణంలో మార్పులు రావడంతో చలి రోజురోజుకు పెరుగుతూ! వస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చలి ఎక్కువగా ఉందని ప్రజలు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు,వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు, కూలీలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయాన్నే వాకింగ్, జాగింగ్ చేసే వారు ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోకుంటే జబ్బుల బారిన పడాల్సి వస్తుందని తెలిపారు. ఆస్తమా జబ్బు ఉన్న వారు శీతాకాలంలో వాకింగ్కు వెళ్లకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. చలితీవ్రత పెరిగే కొద్ది శ్వాస కోస వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, ఉదయాన్నే బయటకు వెళ్లకపోవడమే ఉత్తమమని, వైద్యులు పేర్కొన్నారు. తాగునీటి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం శ్రేయస్కరమని, వేడి వేడి ఆహార పదార్థాలనే తీసుకోవడం మంచిదని అన్నారు.ఉన్ని దుస్తులు ధరించాలి..చలి పెరగడంతో గుండె సంబంధి వ్యాధులతో బాధ పడేవారు. జ్వరం,దగ్గు సమస్యలున్నవారు వెచ్చని వాతావరణంలో ఉండేల చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది వృద్ధులు, చిన్నారులతో పాటు అన్ని వయసుల వారి స్వెటర్లు, జర్కిన్,మంకీ టోపీలు ధరించడం మేలు శీతలపానీయాలకు, ఐస్క్రీంలకు దూరంగా ఉంటు, బయటికి వెళ్ళినప్పుడు చెవుల్లోకి దూది పెట్టుకు వెళ్లడం మంచిదని తెలిపారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం

అక్షరవిజేత మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సామాజిక ఉద్యమ నాయకులు,మహనీయులు జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి టౌన్ ప్రెసిడెంట్ మాందాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎన్టి యుసి టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభివృధి కోసం నిరంతర పోరాటం చేసిన మహనీయులు అని అదేవిధంగా స్త్రీల అభ్యున్నతి కోసం కూడా వారు పోరాడారని ఈ సందర్భంగా తెలిపారు.బడుగు,బలహీన వర్గాలు గురువారంఈ విధంగా ఉన్నారు అంటే దానికి కారణం జ్యోతి రావు పూలే ఈ సందర్భంగా తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుభంద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం



## -భాగ్యలక్ష్మి కాటన్ మిల్

అక్షర విజేత నారాయణపేట/

నారాయణపేట మండలం లింగంపల్లి సమీపంలో భాగ్యలక్ష్మి కాటన్ మిల్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రైతుల నుంచి సేకరించిన పత్తి అగ్నికి ఆహుతి అయింది. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. కాగ సుమారు 8 వేల క్వింటాళ్లు పత్తి దగ్ధం అయినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగిందా ? మరి ఏ ఇతర కారణాలు ఉన్నాయో తెలియాలి.

# ఆటోను ఢీకొన్న కారు ఇద్దరికీ గాయాలు

అక్షర విజేత కొండపాక




కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో గురువారం ఆటోను కారు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వేములవాడ మల్లారం నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు తిమ్మారెడ్డిపల్లి శివారులో ఆటోను ఒవర్ టెక్ చేయబోయి అదే ఆటోను ఢీ కొట్టింది. దాంతో కారులో ప్రయాణం చేస్తున్న అమృత , రవీందర్ రెడ్డి లకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్ చేరుకొని ప్రథమ చికిత్స చేసి ప్రభుత్వ గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత... నారాయణపేట/ ఉట్కూర్**

మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్త లో భారతీయ తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్త లొ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఆనాటి బ్రీటీషు ప్రభుత్వం లో ప్రాథమిక విద్యకు నోచుకోలేని భారతీయ,సమాజాన్ని,అట్టడుగు వర్గాలకు విద్య ద్వారా వివేకము కల్పించిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని వర్ధంతి కు హాజరు అయిన ప్రముఖులు అభిప్రాయ పడ్డారు.భారతదేశంలోని శూద్రాతి శూద్రులు (దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు) బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని పోల్చి ఈ బానిస సమాజ విముక్తికి పాటు పడిన మొట్టమొదటి వ్యక్తి పూలే.అని అంబేద్కర్ యువజన సంఘం కొక్కు శంకర్.కొండన్ భరత్ ధసరథ్ హజ్జమ్మ మరియు తదితరులు బ్రాహ్మణీయ భావాలు కలిగిన కుల వ్యవస్థలోని బానిసత్వానికి,వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా పూలే ప్రకటించిన ఆదర్శ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని హాజరు అయిన ప్రముఖులు అభిప్రాయపడ్డారు.పూలే వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నీవల్లుళ్లు అర్పించారు

# శుక్రవారం పోటు ప్రసాద్ సంతాప సభ





## -11 గంటలకు అంతిమ యాత్ర
## - మృతదేహం మమత ఆసుపత్రికి బహుకరణ.

**అక్షర విజేత ఖమ్మం:**

దివంగత సిపిఐ నేత, కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా ఉద్యమ సారధి పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రసాద్ మృతదేహన్ని పార్టీ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారని సురేష్ తెలిపారు. సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సహ సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు పాల్గొంటారన్నారు. 11 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. సిపిఐ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్, ఐటీ హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా అంతిమ యాత్ర మమత ఆసుపత్రికి చేరుకుంటుందని సురేష్ తెలిపారు. ప్రసాద్ మృతదేహన్ని కుటుంబ సభ్యులు వైద్య పరీక్షల నిమిత్తం మమత ఆసుపత్రికి బహూకరించారన్నారు. కమ్యూనిస్టు శ్రేణులు, ప్రసాద్ అభిమానులు పాల్గొని ప్రసాద్ కు కడసారి నివాళులర్పించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆలయ పూజారి గుండెపోటుతో వ్యక్తి మృతి

**అక్షర విజేత పెబ్బేర్**



వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ చెలిమిళ్ళ కిష్టారెడ్డిపేట కు చెందిన వేణుగోపాలస్వామి ఆలయ పూజారి శ్రీనివాసచారి (55 ) గుండెపోటుతో మృతి.
దేవాలయం పక్కలనే ఉన్న చేనులో తన పొలం పనులు చేస్తూ ఉండగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి.

## కడెం నూతన డిప్యూటీ తాసిల్దార్ లచ్చిరాం బాధ్యతలు.



**అక్షర విజేత కడెం**

కడెం మండలం నూతన నయాబ్ తాసిల్దారుగా ఎం లచ్చిరాం గురువారం బాధ్యత స్వీకరించారు. డిప్యూటీ తాసిల్దారుగా శంకర్ నాయక్ పని చేయగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా సుజాత రెడ్డి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మణ్, నాగోరావ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ భవన్లో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

నియోజకవర్గం కేంద్రంలో భారతీయ తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఆనాటి బ్రీటీషు ప్రభుత్వం లో ప్రాథమిక విద్యకు నోచుకోలేని భారతీయ సమాజాన్ని,అట్టడుగు వర్గాలకు విద్య ద్వారా వివేకము కల్పించిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని వర్ధంతి కు హాజరు అయిన ప్రముఖులు అభిప్రాయ పడ్డారు.భారతదేశంలోని శూద్రాతి శూద్రులు (దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు) బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని పోల్చి ఈ బానిస సమాజ విముక్తికి పాటు పడిన మొట్టమొదటి వ్యక్తి పూలే.అని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు పేర్కొన్నారు. బ్రాహ్మణీయ భావాలు కలిగిన కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా పూలే ప్రకటించిన ఆదర్శ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని హాజరు అయిన ప్రముఖులు అభిప్రాయపడ్డారు.పూలే వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు,కర్రెమ్



కుర్మయ్య,మాజీ అధ్యక్షుడు,జె.నర్సిములు,బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్,సారాయి హన్మంత్,బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జుట్ల సాగర్,ఉప్పర్ పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాలరాజు, ఉప్పర్ పల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**-జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులు ప్రదానం**

**అక్షర విజేత ఖమ్మం :**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబురాలు నయా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయికి హాజరయ్యారు. జిల్లా స్థాయి ప్రశ్నపత్రాలు మండల విద్యాశాఖ అధికారి. శైలజ లక్ష్మీ ఆవిష్కరించారు...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని వెలికి తీయడానికి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశలోనే శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవడం వలన మూఢనమ్మకాలకు దూరంగా ఉండి, దేశ ప్రగతికి తోడ్పడటాలని సూచించారు, జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు దాదాపు అన్ని మండలాల నుండి 240 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఆయా విభాగాల వారిగా పరీక్ష, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు.

ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో
ప్రథమ - టివిఎం జీహెచ్ ఎస్ మధిర
ద్వితీయ - జెడ్పీ ఎస్ఎస్ జల్లేపల్లి
తృతీయ - ఎన్ఎస్ సి ఖమ్మం

ప్రభుత్వ తెలుగు మీడియంలో
ప్రథమ- జెడ్పీ ఎస్ఎస్ అడసర్లపాడు, వేంసూరు మండలం,
ద్వితీయ - జెడ్పీ ఎస్ఎస్ మహాదేవపురం, మధిర
తృతీయ - జెడ్పీ ఎస్ఎస్ గుబ్బగుర్తి, కొనిజర్ల.
బహుమతులు గెలుచుకున్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో
ప్రథమ -జవహర్ నవోదయ, పాలేరు
ద్వితీయ - టిజి ఆర్ఎస్ గర్ల్స్ వైరా
తృతీయ - టిజిఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ కల్లూరు

ప్రైవేట్ పాఠశాలల నందు
ప్రథమ -హార్వెస్ట్ స్కూల్, ఖమ్మం



ద్వితీయ - గీతాంజలి ఖమ్మం
తృతీయ - ఎస్ ఎఫ్ ఎస్ మధిర
బహుమతులు పొందినారు

వీరిలో ప్రథమ స్థానం పొందిన వారు డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ నందు జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు హాజరవుతారు అని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ మరియు రామారావు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు శివన్నారాయణ,ఎల్ వి రెడ్డి, తాతా రాఘవయ్య, ఎస్వీఆర్ పురుషోత్తం, శ్రీరాములు,ఐలయ్య,సీతారామారావు,రామకృష్ణ,డాన్ బాస్కో, వెంకటేశ్వర్లు,ప్రవీణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

**ఘనాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా సాగిన**

# శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ...

**- ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి.**

**అక్షర విజేత, శంకర్ పల్లి**

రేగడి ఘనపూర్ గ్రామంలో గురువారం రోజు నిర్వహించిన శ్రీశ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ, ఇరుముళ్ల కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా సాగింది. మండల కాలం పాటు దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు శ్రీ అయ్యప్ప స్వామి వారి అభిషేకార్థమై నెయ్యిని తమ ఇరుముడిలో నెయ్యి నింపిన టెంకాయను తీసుకొని శబరిమలై అయ్యప్ప స్వామి వారి దర్శనార్థమై బయలుదేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం పూజ్య గురుదేవులు ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి దివ్యకర కమలములచే సాగిన శ్రీ స్వామివారి పూజా ఇరుముడి కార్యక్రమంతో రేగడి ఘనాపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దర్శనార్థమై బయలుదేరుతున్న స్వాములు మండల కాలం పాటు ఎంతో నియమ నిష్టలతో కఠినమైన దీక్ష నియమాలను ఆచరించి శ్రీ స్వామివారి అభిషేకార్థమై స్వచ్ఛమైన ఆవు నెయ్యిని టెంకాయ లో నింపుకొని ఇరుముడి నీదాల్చి స్వామి దర్శనార్థమైంది బయలుదేరడం జరుగుతుందని అయ్యప్ప స్వామి దీక్షలో అత్యంత పవిత్రమైనటువంటిది ఇరుముడి కార్యక్రమమని ప్రతి స్వామి మండల కాలం దీక్ష పూర్తి చేసుకున్న తర్వాత శబరిగిరికి పయనం అవుతారని ఈ యాత్రతో స్వాములు చేసిన మండల దీక్ష పరిపూర్ణం అవుతుందని మండల కాలం పాటు దీక్ష చేసిన స్వాములే స్వామివారి అభిషేకాఅర్థమై నెయ్యిని తీసుకొని దివ్య పదునెట్టంబడిని అధిరోహించి శ్రీ స్వామి వారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుంటారని ఆదర్శించుకున్న మరుక్షణమే తమ జన్మలో ధన్యమైనాయని ఆనందంతో తమ తమ ఇండ్లకు పయనం అవుతారని మరి ఇంతటి విశిష్టత కలిగిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి పడి పూజలో ఆఖరిదీ చివరిదైనా ఇరుముడి ఘట్టం ఇరుముడిని అందుకే శ్రీ స్వామి వారి దీక్షలు ఇరుముడికి ప్రత్యేకమైన స్థానం కల్పించడం జరిగిందని గురుస్వామి తెలియజేశారు. ఈ పూజా



కార్యక్రమంలో ఘనాపురం సన్నిధానం గురుస్వాములు శ్రీనివాస్ రెడ్డి స్వామి, హరీశ్వర్ రెడ్డి స్వామి, కృష్ణ లడ్డు స్వామి, బాలరాజ్ స్వామి, రఘు స్వామి, వివిధ గ్రామాల నుండి వచ్చిన గురుస్వాములతో, స్వాములతో రేగడి ఘనపూర్ గ్రామం మొత్తం ఒక పండుగ వాతావరణం కనిపించిందని ఈ మండల కాలం దీక్షలతో ప్రతి గ్రామంలో కొత్త శక్తి ఉత్సాహం భక్తి కలుగుతాయని మరి ఇంతటి పుణ్యప్రదమైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి దీక్షను మనకు ప్రసాదించిన శ్రీ స్వామివారికి అనంత కోటి సాష్టాంగ దండ ప్రణామాలు చేస్తున్నామని గురుస్వామి తెలియజేశారు.

# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు.

**-అణగారిణ కులాల అభ్యున్నతికి పాటుబడ్డ మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే.**

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే గారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఆయాన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, %ంఎ% సెల్



జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త నందిమల్ల చంద్రమౌళి, జెడ్పిటిసిలు మార్చే ఎంపీపిలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిబాపూలే దంపతుల జయంతి , వర్ధంతులు అధికారికంగా నిర్వహించాలి

**- పెంటపర్తి ఉషన్న (స్వేరోస్ రాష్ట్ర నాయకులు)**
**-మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కూలే**

అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :

ఆదిలాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో గురువారం సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే మరియు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే దంపతుల జయంతి వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఆ మహనీయుల సేవలకు గుర్తింపు నివ్వాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో గల మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు అర్పించి సంఘ కార్యకర్తలతో మాట్లాడుతూ 1848 నుండి 1897 వరకు మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు స్త్రీ విద్య కోసం, సమ సమాజ నిర్మాణం కోసం, సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తలని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి భారతరత్న తో గౌరవించాలని, అలాగే పూలే దంపతుల సేవలను విస్తృతంగా ప్రచారం చేసి సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు పాటుపడాలని అన్నారు. నవంబర్ 28, 2008 న అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ఆర్ జ్యోతిబాపూలే జయంతి, వర్ధంతిలను అధికారికంగా జరపడం ప్రారంభించారని ఆ ఆనవాయితీ 2015 వరకు కొనసాగిందని తర్వాత క్రమంలో కేవలం పూలే జయంతిని మాత్రమే జరిపి వర్ధంతిని అధికారికంగా జరపడం నిలిపివేశారని ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి



జ్యోతిబాపూలే వర్ధంతిని అధికారికంగా జరపడం ప్రారంభించి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3, వర్ధంతి మార్చ్ 10 నీ కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకుడు పెంటపర్తి ఊశన్న, అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గుర్నులే, జిల్లా అధ్యక్షులు వాడగురే విజయ్, మాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, కార్యవర్గ సభ్యులు భాస్కర్ ప్రధాన్, కౌడు వసకే, దేవిదాస్ వాడగురే తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలపై సమీక్షా సమావేశం





అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్కే సిద్ధప్ప అధ్యక్షతన గురువారం 'శిశు మరణాలపై సమీక్షా సమావేశం' నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డీఎమ్ హెచ్ ఓ మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలో శిశు మరణాలు జరగకుండా ఉండాలంటే వైద్య సిబ్బంది అందరూ గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు , శిశువులకు అన్ని రకాల వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించాలని, పుట్టిన శిశువు కు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని , ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారము ఇస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు తాగించాలని మరియు పిల్లలను చలికాలంలో వెచ్చగా ఉన్ని వస్త్రంతో కప్పి ఉంచాలి, ఐదు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి, అదేవిధంగా బాలింతకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రిజ్వానా తన్వీర్ మాట్లాడుతూ.. ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గృహ సందర్శన లో శిశువులు ఎవరైనా డయేరియా, నిమోనియా తీవ్రమైన దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం, పక్కటెముకలు ఎగరవేయడం, జ్వరము ఎక్కువగా ఉండటం వ్యాధితో బాధపడుతూ ఉంటే అటువంటి శిశువులను సాధ్యమైనంత తొందరగా జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు, తల్లిపాల గురించి, అనుబంధ ఆహారం గురించి, చేతుల పరిశుభ్రత గురించి, తల్లితండ్రుల పోషణ గురించి, ఓఆర్ఎస్ ద్రావణం గురించి, జింక్ మాత్రల గురించి, ఐ. ఎఫ్ .ఏ. సిరప్ గురించి, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య, జిల్లా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శ్యామ్ డాక్టర్ నాగార్జున మరియు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు ఎమ్ఎల్ హెచ్ పిఎస్, ఆరోగ్య కార్యకర్తలు, మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, తిరుమలరెడ్డి, రామాంజనేయులు. పాల్గొన్నారూ

# కేసీఆర్ స్ఫూర్తితో 29న దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్**

అక్షరవిజేత,టేక్మాల్ :

తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పినా ఘనత కెసిఆర్ దక్కుతుందని బి ఆర్ ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయి కోటి భాస్కర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ గులాబీ జెండాను ఎగుర వేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మాజీ మంత్రీ హరీష్ రావ్ ఆదేశాల మేరకు ఈ నేల 29న కేసీఆర్ స్ఫూర్తితో 29న దీక్షా దివస్. కార్యక్రమాన్ని ప్రతీ జిల్లా కేంద్రరంలో విజయవంతం చేయాలనే పిలుపు మేరకు టేక్మాల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజ అని గుర్తు చేశారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు గా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమని తెలిపారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడో' అని తెగువ చూపిన నాయకుడికి 3కోట్ల మంది తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో అండగా నిలబడ్డారని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి, కులాలకు,మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్ అని అన్నారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్ మెడలు వంచాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉన్నదని భాస్కర్ పిలుపునిచ్చారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం,ప్రతి మనిషి బతుకు ఛి%శీ%ద్రమైందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఇప్పుడవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు,అవే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది.. కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి 4 కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి మరో సంకల్ప దీక్ష



చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో పోరాడుదామని చెప్పారు. ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని,ఆనాటి కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు..

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి, మహాత్మ జ్యోతిరావు పూలే,

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి.**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రెడ్డి. ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికై పాటు పడిన దర్శప్రాయుడు,అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అనంతరం రేపు నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమం పై పట్టణ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్స్,నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు, గండ్ర యువ సేన నాయకులు, జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జే ఐ హెచ్ నాయకులు ఃు



అక్షర విజేత ఖమ్మం:

జమాతే ఇస్లామీ హింద్ ( జేఐహెచ్ ) నాయకులు గురువారం స్థానిక జలగం నగర్ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ( బాలురు ) సందర్శించారు. జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా , ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమీ , ఖిలా అధ్యక్షుడు అబ్దుల్ మలిక్ లు పాఠశాలను సందర్శించి , పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ను కలుసుకొని విద్యార్థులకు అందజేస్తున్న భోజనం మంచినీరు విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి చదువులు ఎలా కొనసాగుతున్నాయి అనే అంశాన్ని ప్రస్తావిస్తూ మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులను కూడా కలుసుకొని ఈ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరమైతే తమను సంప్రదించాలని సూచించారు.



## దేవరకొండ పట్టణంలో భగవాన్ సత్యసాయి పుట్టినరోజు మహిళా వృద్ధుల ఆశ్రమ నిర్మాణమునకు 50,116 విరాళం...



అక్షరవిజేత, దేవరకొండ రూరల్

మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమం దేవరకొండ అనుబంధముగా పిత్రుల ఆశ్రమం నిర్మాణమునకు భగవాన్ సత్యసాయి పుట్టినరోజు సందర్భంగా భక్త దంపతులు శ్రీమతి కోర్వి లక్ష్మయ్య. యశోద రిటైర్డ్ సంఘం సభ్యులు మాతలకు పండ్లు,పాలు, బ్రేడ్స్ మరియు చీరలు అందజేసి రూపాయలు 50,116 భవన నిర్మాణమునకు విరాళం ప్రకటించినారు. అవకాశం కల్పించిన పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఆశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాలుగోని సత్యసాయి భజన చేసి అందరిని ఆనందపరచినారు. మాతలు దాత దంపతులను శతమానం భవతి, శతాయుష్మాన్ భవ అని దీవించినారు. పాలుగోన్న అందరికి కేర్ టేకర్ జానకి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## మహాలక్ష్మి వృద్ధుల ఆశ్రమంలో నూతన భవనంలో పూజా కార్యక్రమం...



అక్షరవిజేత, దేవరకొండ రూరల్

దేవరకొండ శ్రీ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో పురుష వృద్ధుల కొరకు నిర్మింస్తున్న నూతన భవనంలో కార్తీక మాసం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆశ్రమం అధ్యక్షురాలు శ్రీమతి లయన్ మాదిరెడ్డి సంధ్యారెడ్డి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో తప్పని పరిస్థితులలో ఒంటరి పురుష వృద్ధుల అవసరం దృశ్య నూతన భవనం నిర్మించడం జరుగుచున్నది. త్వరలో ప్రారంభించబడును అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య పాలుగోని అధ్యక్షురాలు సంధ్యారెడ్డి మరియు కార్యవర్గంనకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ కార్యవర్గం, కార్యవర్గం సభ్యురాళ్లు, వృద్ధ మాతలు పాలుగోన్నారు. అనంతరం అందరికి భోజనాలు ఏర్పాటు చేసినారు.

## దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు...

అక్షరవిజేత, దేవరకొండ రూరల్



పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు , ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 16న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్,ఆర్డిఓ కార్యాలయం ముట్టడిని చేపడుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో కలెక్టరేట్, ఆర్డిఓ కార్యాలయం ముట్టడిని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థుల యొక్క స్కాలర్ షిప్ లు , ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి. చేయని యెడల భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు,రాజకీయ పార్టీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులందరూ అందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ సేవాలాల్ బంజారా



## సంఘం నాయకులు చందు నాయక్...

అక్షరవిజేత, దేవరకొండ రూరల్

దేవరకొండ నియోజకవర్గం కోర్ర టాక్రియా తండా గ్రామపంచాయతీ కొర్ర కాలియా తండలో లింగా మసన్ ఆంజనేయస్వామి కంకాలి మాత విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర చందు నాయక్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.. లింగా మసన్ గుడి పూజారి కోర్ర బాలు నాయక్ గుడి కోసం ఎంతో శ్రమించి ఈరోజు విగ్రహ ఆవిష్కరణ జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది ఈరోజు పెద్ద సంఖ్యలో భక్తులు విజ్ఞానవంతులు మేధావులు వచ్చి గురు స్వాముల ఆశీర్వాదం తీసుకొని వెళ్లడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ కు గురు స్వాముల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొర్ర భీమా నాయక్ చింతల ఆంజనేయులు సేవాలాల్ బంజారా సంఘం నాయకులు కేతావత్ మంగు నాయక్ కొర్ర లచ్చి రామ్ నాయక్ ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ సంరక్షణ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



అక్షర విజేత కడెం :

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉడుంపూర్ రేంజ్ డిఆర్ఓ డి.ప్రకాష్ అన్నారు. గురువారం వన్య పనుల సంరక్షణ అగ్ని ప్రమాదాల నివారణపై మండలంలోని దోస్తునగర్ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మానవం మనుగడకు అడవులు ఎంతో తోడ్పడతాయన్నారు. అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు బాధ్యత తీసుకోవాలన్నారు. అడవిలో ఉన్న వన్యప్రాణులు మృతి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అటవీ శాఖ అధికారులకు తెలియజేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,ఎఫ్ ఎస్ ఓ సురేందర్, బీట్ అధికారులు సరిత, ప్రసాద్, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు ఉన్నారు...

### జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అభినందించిన ఏఐసీసీ

# పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ





అక్షర విజేత,నారాయణఖేడ్:

మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు రవీందర్ చవాన్ గెలుపులో కీలక పాత్ర పోసించినందున ఈరోజు పార్లమెంట్ లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్ ప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే134వవర్ధంతి

# కార్యక్రమం ఘనంగా నిర్వహించడంజరిగిది





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహనికి బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూవ్వుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తొలి మహాత్మాభిరుదాంకితులు, సామాజిక సంఘ కర్త, స్వాతంత్ర సమరయోధుడు మహాత్మ జ్యోతి రావు పూలే 134వ, వర్ధంతి కార్యక్రమం నిర్వహించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వారు 150 సంవత్సరాల క్రితం మన దేశం బ్రిటిష్ వారి పాలనలో ఉన్న సమయంలోనే అగ్రవర్ణాల అణిచివేతకు వ్యతిరేకంగా, ఎనుకబడిన వర్గాల సంక్షేమంకై, అభివృద్ధికై, హక్కులకై, స్వాతంత్రం లేని రోజుల్లోనే పోరాటాలు చేసిన మహా గొప్ప నాయకుడు పూలే అని, వారి త్యాగ ఫలితంగానే వెనకబడిన వర్గాలు ఈ స్థాయిలో ఉన్నామని, ప్రతి ఒక్కరము వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి త్యాగాలు వారి పోరాటాలు భావితరాలకు తెలిసే విధంగా వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వారి చరిత్ర ను పాఠ్యాంశాలలో చేర్చినట్లు అయితే నేటి యువత వారి చరిత్రను తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేస్తారని అన్నారు. వారు వెనుకబడిన వర్గాల మహిళలకు విద్యాభ్యాసాలు నేర్పించుటకు తన సతీమణి అయిన సావిత్రిబాయి పూలే కు తను విద్యను నేర్పి ఈ దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలును చేసి స్త్రీలకు విద్యను అందించినాడని, అదేవిధంగా సతీసహగమనాన్ని, అంటరానితనాన్ని, సాంఘిక దురాచారాలను అరికట్టి, తను సంతానాన్ని కలిగి ఉంటే స్వార్థం వస్తుందని ఆలోచన చేసి పిల్లలను కనకుండా ఒక బీద బ్రాహ్మణ అబ్బాయిని దత్తత తీసుకొన్నాడని, సొంతంగా పాఠశాలలను, వసతి గృహాలను, వైద్యశాలలను నెలకొల్పి ఉచితంగా సేవలను అందించినాడని అన్నారు. ఆ రోజుల్లో మహారాష్ట్రలో పెద్ద ఎత్తున ప్లేగు వ్యాధి ప్రబలి అనేకమంది చనిపోతుంటే తను, తన సతీమణి ఇద్దరూ కూడా ప్లేగు వ్యాధిగ్రస్తులకు నిరంతరము వైద్యము ఆహారమును అందిస్తూ చివరికి అదే ప్లేగు వ్యాధితో మరణించడం జరిగినది. వారు తమ చివరి రక్తపు బొట్టు వరకు అణగారిన వర్గాల హక్కులకై అభివృద్ధిపై పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన త్యాగశీలి అని కొనియాడారు.నేడు బీసీ లంతా ఐక్యతగా ఉండి మనమందరం కూడా వారి ఆశయ సాధన కొరకు కృషి చేయాలని, అప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమైతామని అన్నారు. బీసీ కుల గణనను వెంటనే పూర్తి చేసి బీసీలకు దమాషా పద్ధతి ప్రకారం 50% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, మేర కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి వెంకటేశ్వర్లు, మిట్ట కోల యుగేందర్, బైరు విజయ్ కృష్ణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, మంతాపురం వెంకటేశ్వర్లు,కోడి లింగయ్య యాదవ్, యలగందుల వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి, మట్ట రమేష్ యాదవ్, మానపురి యాదగిరి, బంటు నాగేందర్ ముదిరాజ్, పసలు సైదులు, జక్కుల రామచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి



అక్షర విజేత నర్సంపేట/

నర్సంపేట మండల తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి (టీ ఆర్ యు ఎస్ ) సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఉద్యమాలలో కష్ట నష్టాలకు ఓర్చి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు టీ ఆర్ యు ఎస్ కమిటీ ని ఏర్పాటు చేయడంలో భాగంగా నర్సంపేట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మచ్చిక నర్సయ్య గౌడ్ (ఉద్యమకారుల డివిజన్ బాధ్యులు) అదే విధంగా తెరాస మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి పులిగిల్ల యాదగిరి పట్టణ అధ్యక్షులు అప్పాల సుదర్శన్ మెడిద శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నర్సంపేట మండల కమిటీ అధ్యక్షులు జమాండ్ల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిపిస్టోలో పెట్టిన ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జార్ఖండ్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమ కారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా కోతి చలం, కృష్ణ, ఎండి.జాఫర్, పెరుమాండ్ల కట్ట స్వామి, జాటో భీమ్లా నాయక్, తనుగుల సుధాకర్, బానోత్ లక్ష్మణ్, గాదగోని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం జిల్లా ఇన్చార్జిను కలిసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్ .



అక్షర విజేత, నారాయణఖేడ్:

ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్ను నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.నారాయణఖేడ్లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పీటీసీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్ నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ నే సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు చాంద్ పాషా, అబ్దుల్ జబ్బార్, షేక్ అంజేద్, సల్మాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ,

# కళా ప్రదర్శనల కార్యక్రమం నిర్వహణ

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

నేడు ములుగు జిల్లా కేంద్రం లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందనీ, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపు నిచ్చారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ గార్డెన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమయి, డి ఎల్ ఆర్ గార్డెన్ చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు నుండి, రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లా కు విచ్చేసి, వివిధ కళా రూపాల లో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు



హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, ఎం పి ఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలోని కస్తూరి బజార్లో గల ఎస్సీ బీ బాయ్స్ హాస్టల్ లో ఆఖస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్. గురువారం రాత్రి







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పిల్లలతో వసతి గృహంలో మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నార అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించారు, అక్కడ సిద్ధంగా ఉన్న భోజనాన్ని వండిన వంటకాలను కలేక్టర్ పరిశీలించారు. వండిన ఆహారాన్ని మెస్ కమిటీ తిన్న తరువాత నె విద్యార్థులకు పెట్టాలన్నారు.అనంతరం స్టోర్ రూమును పరిశీలించి స్టాక్ రిజిస్టర్ ప్రకారం స్టోర్ లో ఉన్న వస్తువులను పరిశీలించారు .తరువాత జిల్లాలోని తాసిల్దార్లు 23 మంది అందించిన రగ్గులను కలెక్టర్ చేతి మీదిగా 90 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఎస్ సి డి డి బాయ్స్ హాస్టల్, ఎ2, బి2 వసతి గృహాలలో కూడా చలిరగ్గులను అందజేశారు. అంతేకాకుండా జిల్లాలో ఉన్న వసతి గృహాలకు అవసరమైన వారికి రగ్గులు





ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని ఈరోజు 200 రంగులను విద్యార్థులకు అందజేయడం జరిగిందని మిగతా వసతి గృహాలకు కూడా రగ్గులను అందజేస్తామని తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,ఏవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, డీఎస్సీడీవో లత ,తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, ఈ సెక్షన్ సూపర్డెంట్ సాయి గౌడ్, ఆత్మకూరు తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారి ఉప్పలయ్య ,ఏఎస్డబ్ల్యూ ఇందిరా, హాస్టల్ సిబ్బంది రేణుక, కృష్ణ అధికారులకు





## ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర

### -తెలంగాణ సాంస్కృతిక సూర్యాపేట జిల్లా టీం లీడర్ వేముల శ్రావణ్ ఆధ్వర్యంలో




**అక్షర విజేత... చింతలపాలెం:-**

ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చింతలపాలెం తహసిల్దార్ సురేందర్ రెడ్డి వారి ఆదేశాల మేరకు కళాకారులు ఈ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరచేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కళారూపాలు ప్రదర్శించారు. ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చింతలపాలెం మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని గుర్తు చేశారు.ఈ ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని దొండపాడు, గుడిమల్కాపురం గ్రామంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూపాల్ రెడ్డి, సీతారెడ్డి, నారాయణరెడ్డి, వీరబాబు, సుందరమలేశ్వర్ రెడ్డి, సైదులు, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి గుడిలో ఫైళ్లు మాయం

**అక్షర విజేత, కొమురవెల్లి:**



కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయం ప్రతి సారి ఏదో ఒక వివాదంతో బయటికి వస్తుంది ఈ సారి పలు విభాగాలకు సంబంధించిన 2014 నుండి 2017 వరకు, అధాయ వ్యయాలపై పలు అవినీతి ఆరోపణలు రావడం పై ఫైల్స్ మాయం అవడం పై ఆలయ అధికారులు ముగ్గురు అధికారులకు మెమో జారీ చేశారు. మరి వీళ్ల ముగ్గురి తర్వాత 4వ ఉద్యోగి బాధ్యతలు ఎవరు తీసుకున్నారు, వారిని వివరణ ఎందుకు కోరడం లేదు లేకపోతే 4వ ఉద్యోగి బాధ్యతలు తీసుకున్నపుడు ఫైల్స్ ఉన్నాయా తర్వాతే మాయం అయ్యాయా అసలు దేవాలయ అధికారులు ఏం చేస్తున్నారు వారానికి ఒకసారి ఇంఛార్జి ఇఓ వచ్చి ఏం పరిశీలించినట్లు ఇప్పుడున్న ఇఓ గతంలో సంవత్సరానికి ఒక ఇఓ మారితే గుడి బాగోగులు తెలియలేదు తెలిసిన సరిదిద్దే టైం లేక ఇన్ని రోజులు గడిచిపోయింది అని అనుకుందాం కానీ ఒక చోట నే ఇప్పుడున్న ఇఓ సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్నాడు మరి గుడిలో అనేక అక్రమాలు కోట్లాది రూపాయల అక్రమాలు జరిగిన ఎవరిపై ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారు గుడిలో భక్తులు వేసిన బంగారు ఆభరణాలు మాయం అవడం సీసీ కెమెరాలు పనిచేయకపోవడం దేవాలయ భూములలో ప్రైవేట్ కాంట్రాక్టర్ లు లక్షలు విలువచేసే మట్టి నీ తరలించిన కూడా ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారు, ఎవరికి పట్టనట్టుగా ఉద్యోగులు ఎందుకు ఉంటున్నట్టు అని ప్రశ్నార్థకంగా మారింది.

## నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**అక్షర విజేత ములకలపల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేటనియోజకవర్గంములకలపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా పూసుగూడెం(గ్రామం)లో బాణోత్ రాంబాబు - రమాదేవి దంపతుల కుమార్తె చెవుల కుట్టు వేడుక మరియు కుమారుడి పంచ కట్టు వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు అనంతరం ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించారు అనంతరం ముత్యాలంపాడు గ్రామంలో కుంజ వెంకటేష్ కుమార్తె ఇటీవలే మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అధికారంలో ఉన్నా లేకపోయినా మీకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, గంగవరపు సుధాకర్.తాండ్ర రాంబాబు.భూక్యా ధర్మ పుష్పాల చందర్ రావు. సడియం అశోక్.సున్నం సత్యనారాయణ.బొర్రా సుధాకర్.దేవబక్తిని చిట్టి బాబు.తదితరులు పాల్గొన్నారు.



## నేడు చిగురుమామిడి లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



### - గ్రామ పంచాయితీ భావనాల ప్రారంభోత్సవాలు

**అక్షర విజేత: చిగురుమామిడి:**

బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం చిగురుమామిడి మండలంలో పర్యటించనున్నారు.పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు,ప్రారంభోత్సవాలు చేయనున్నారు.ఉదయం 10గం.లకు నవాబ్ పేట గ్రామంలో గ్రామ పంచాయితీ భవనాన్ని యాదవ కమ్యూనిటీ హాల్,రజక కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారు. 11గం.లకు చిగురుమామిడి మండల కేంద్రం లో అంగన్ వాడీ భావనానికి భూమి పూజ చేస్తారు. అంగన్ వాడీ సెంటర్ లో శుక్రవారం సభ కార్యక్రమం లో పాల్గొంటారు.మధ్యాహ్నం 12 గం.లకు ముదిమాణిక్యం గ్రామంలో గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభిస్తారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రతిఒక్కరూ సహకరించాలి :డీస్పీ జి.రవి.



### -సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద సాయంత్రం సమయంలో ట్రాఫిక్ నియంత్రణను ఆకస్మికంగా తనిఖీచేసిన డీస్పీ రవి.

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా సహకరించాలని సూర్యాపేట డీస్పీ రవి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో సాయంత్రం ఆకస్మికంగా కొత్తబస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా దృశ్యా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డీస్పీ వెంట ట్రాఫిక్ ఎస్సై సాయి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## భూసార పరీక్షల సేకరణ కోసం రైతులతో సమావేశం



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో మట్టి ఆరోగ్య పత్రం(ఎస్ హెచ్ సి)పథకం కింద మట్టి నమూనాలు సేకరించడానికి రైతులతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ పథకం క్రింద యాసంగి 2024 క్రింద ఓబులాపూర్, నూకపెల్లి,రామన్నపేట,సర్వాపూర్,రాజారాం మరియు మ్యాడంపెల్లి గ్రామాలు ఎంపిక కావడం జరిగిందని.ప్రతి ఐదు ఎకరాలకు ఒక మట్టి నమూనా తీసుకోవడం జరుగుతుందని,ఈ మట్టి నమూనాను ఎంఎస్ టిఎల్, హైదరాబాదు ల్యాబ్ నకు పంపడం జరుగుతుందని. కావున ఆయా గ్రామాల రైతులు విధిగా వ్యవసాయ విస్తరణ అధికారికి తమ పొలం నందు మట్టి నమూనాను సేకరించడానికి సహకరించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. చంద్ర దీపక్ మరియు ఎన్.కారుణ్య కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.




## కళాకారులచే ప్రజాపాలన విజయోత్సవాలపై అవగాహన



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలో,ముత్యంపేట, బల్వంతపూర్ గ్రామాలలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు చైతన్య పరిచేందుకై గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా పాలన మరియు కుటుంబ సర్వేపైన వారి ఆటపాటలతో ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు సాంస్కృతిక సారధి,కళాకారులు రాగుల పరుశురాం, ఎములవాడ మహిపాల్,పలిగిరి రాజేందర్,పంచరి ప్రవీణ్,భోగే అశోక్,రమేష్,ప్రకాష్,కారం రాజ్ కుమార్, సురేష్ నాయక్,కోట రమ్య,రాజేశ్వరి,రామడుగు పోచయ్య పాల్గొన్నారు.

## పేట డ్రైనేజీలో అంతా వంకరే
## నిద్రమత్తులో ఆర్ అండ్ బి అధికారులు





### -అంతా కాంట్రాక్టర్ల ఇష్టానుసారమే

అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లో గత ఆరు నెలల క్రితం నుంచి సెంట్రల్ లైటింగ్ పనులు జరగటం అందరికీ తెలిసినదే వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన కొందరు బడా బాబులు డ్రైనేజీ వ్యవస్థను వాళ్ల ఇష్టానుసారంగా మారుస్తూ వంకర టింకర్ గా వేస్తున్నారని పేదవాళ్లు ఉన్నచోట రోడ్డు సెంటర్ పాయింట్ నుంచి 50 అడుగులు కరెక్ట్ గా తీయాల్సిందేనని అదే బడా బాబుల దగ్గర మాత్రం వాళ్లకు అనుకూలంగా చేస్తున్నారని కొందరు చర్చించుకుంటున్నారు అశ్వారావుపేట నుండి భద్రాచలం మార్గంలో శ్రీ శ్రీ కళ్యాణ మండపం దగ్గర వాళ్ల స్థలం పోకుండా వంకరగా తిప్పారని అదే పేద వాళ్ళ దగ్గర అయితే ఎలాంటి ఇల్లేనా షాపులైనా కూల్చి వేస్తున్నారని మరి పెద్ద వాళ్లకు ఒక న్యాయం చిన్నవాళ్ళకి ఒక న్యాయమా ఇది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా లేక ఆర్ అండ్ బి అధికారుల కు ముడుపులు ఏమన్నా అందుతున్నాయా? తీస్తే అందరు షాపుల దగ్గర ఒకేలా తీయాలి కానీ పేదవాని దగ్గర కరెక్ట్ గా తీయాలంటూ పెద్దపెద్ద బడా బాబుల దగ్గర వాళ్లకి అనుకూలంగా చేస్తున్నారని అశ్వారావుపేట లో సెంట్రల్ లైటింగ్ పనులు మాత్రం కాంట్రాక్టర్ల ఇష్టానుసారంగా జరుగుతున్నాయని ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని కొందరు గుసగుసలాడుకుంటున్నారు,

# ఖద్దరు బట్టల వెనుక కన్నీటి బాధలు.
# రాజకీయం మోజులో జీవితాలు అతలాకుతలం

**- ధర్పం కోసం ఖరీదైన కార్లు కొనుగోలు**
**- అప్పుల్లో కూరుకు పోతున్న చోటా,మోటా లీడర్లులిహారతి కర్పూరంలా కరిగిపోతున్న ఆస్తులు**



అక్షర విజేత అశ్వారావుపేట

రాజకీయ నాయకులు ఎంతో ఆర్భాటంగా తొడిగే ఖద్దరు బట్టల వెనుక ఎవరికి తెలియని కన్నీటి బాధలు ఎన్నో ఉన్నాయి. రాజకీయమని రంగుల సముద్రంలో ఈదలేక అలసిపోతున్న రాజకీయ ఉద్దండులెందరో ఒడ్డున కూర్చుని వెనకా ముందుకు రాలేక నిరీక్షిస్తున్న సందర్భాలను మనం సమాజంలో ఎన్నో చూస్తూనే ఉన్నాం. రాజకీయం అంటే అదేదో అద్భుత లోకమని భావించి యాధృచ్ఛికంగా ఆ రంగంలోకి ప్రవేశించి తీరా పీకల్లోతు కూరుకుపోయిన తర్వాత కానీ వెనక్కి రాలేమని తెలుసుకొని, మునుపటి జీవితం కోసం నిరీక్షిస్తున్న రాజకీయ బాధితులు ఎందరో మనకు తారసపడుతుంటారు. అటువంటి జీవితాల్లోకి తొంగి చూస్తే వారి పంటి బిగువన భరిస్తున్న బాధలెన్నో మనకు తెలుస్తాయి.

**జీవితాలు అతలాకుతలం...**

రాజకీయ మోజు ఎందరో జీవితాలను అతలాకుతలం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఉన్నత స్థానంలో ఉన్న రాజకీయ నాయకుడి పరిస్థితి ఏమో కానీ, గ్రామ మండల, జిల్లా స్థాయిలో రాజకీయం చేసే నాయకుల ఖర్చులు తడిసి మోపడవుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, సింగిల్ విండో చైర్మన్ నామినేటడ్ పదవులు అనుభవించే వారు సైతం సంపాదించేది దేవుడెరుగు కానీ, కొందరు చేస్తున్న అడ్డగోలు ఖర్చులు మాత్రం వారికి గుదిబండలా మారుతున్నాయి. అధికార హోదా, ధర్పం కోసం చేస్తున్న ఖర్చులు పేరిగి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. పధవుల మీద వ్యామోహంతో ఎన్నికల్లో పోటీపడి లక్షల్లో ఖర్చు పెడుతున్నారు. ఈ సందర్భంగా సంసార జీవితంలో అతలాకుతలమైన పట్టించుకోకుండా రాజకీయంలో ముందుకే వెళ్లాల్సిన పరిస్థితిలు కొందరికి ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో ఓడిన వారి ఖర్చు వెనక్కి రాక నష్టపోతే, గెలిచినవారు హోదా తగ్గకుండా చేసే ఖర్చులతో ఆర్థికంగా నష్టపోతున్నారు.

కారు ఉంటేనే హోదా అనుకుంటున్నారు ! ఒకప్పటి రాజకీయాల్లో ఓ స్థాయిలో వెలుగు వెలిగిన నాయకులే కార్లను మైంటైన్ చేసేవారు. కానీ నేటి రాజకీయాల్లో ఆ పరిస్థితి లేదు. గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ ఇతర పదవుల్లో గెలిచిన తక్షణమే ధర్పం కోసం కార్లు కొంటున్నారు. ఇప్పుడున్న సమాజంలో లక్షో, రెండు లక్షలో చెల్లిస్తే కంపెనీలు వాయిదాల రూపంలో కార్లను ఇస్తున్నారు. ఈ రకమైన వాయిదాలతో కొనుగోలు చేసిన కార్లతో రోజు మందిని కార్లలో ఎక్కించుకొని వారి రోజువారి ఖర్చులను నాయకుడే భరించటం నేటి రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ఏమీ లేదన్నా రోజుకు రూ, 3 నుంచి 4 వేల వరకు గ్రామస్థాయి నాయకుడికి ఖర్చవుతుంది. ఎంత లేకున్నా రాజకీయాల కోసం నెలకు లక్ష రూపాయల వరకు మించకుండా ఖర్చు చేసే నాయకులు ఎందరో ఉన్నారు. ఈ విధంగా ఏడాది మైంటైన్ చేసే లోపు అనుచర వర్గం ఖర్చులు కారుకు ఇవన్నీ తడిసి మోపెడై చెల్లించేందుకు చేతులో చిల్లి గవ్వ లేక హోదా కోసం పెద్దలు సంపాదించిన ఆస్తిని అమ్మో, తాకట్టు పెట్టో డబ్బులు సమకూర్చి ఖద్దరు ధరించి నిన్నటి లాగే ముఖంపై చిరునవ్వు చిందించుకుంటూ ప్రజల్లో మమేకం అవుతున్న నాయకులు మన కళ్ళముందే ఉన్నారు. మరి కొందదరైతే రాజకీయ హోదా తగ్గించుకోలేక, సంపాదన లేక పిల్లల చదువులు, పెళ్లిళ్లు అప్పులు చేసే గొప్పగా చేస్తున్నారు.

**రాజకీయాల్లో ఆదాయం ఉంటుందా ?**

వాస్తవంగా రాజకీయం అంటే సేవా దుక్పదం. క్రమంగా రాజకీయం అంటేనే ఫ్యాషన్ గా మారి కోట్ల సంపాదనకు పదవి కేంద్రబిందువుగా ఉందనే భ్రమలో గ్రామీణ నాయకులు, యువకులు మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. వాస్తవంగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిస్తే కొంత ఆర్థిక అధికారం ఉంటున్నప్పటికీ, లక్షలు, కోట్లు మిగిలించుకునే పరిస్థితులు ఇక్కడేమి ఉండవు, ఎంపీటీసీ పదవి అంటావా మండల స్థాయిలో ఎంపీపీని ఎన్నుకునేందుకు అవసరమైన సంఖ్యకు మాత్రమే ఉపయోగపడి ప్రత్యేకాధికారాలంటూ ఏమీ ఉండని పదవి ఎంపీటీసీ. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ జనాభా ప్రకారం ఒక్కో మనిషికి సగటున ఏడాదికి రూ, 1610 చెల్లిస్తుంది. పంచాయితీకి పన్నుల ద్వారా, రాష్ట్ర గ్రాంట్ ల ద్వారా ఏడాదికి వచ్చే నిధులు రూ, 2 లక్షల నుండి రూ, 5 లక్షలకు మించవు. ఈ నిధులన్నీ కూడా ప్రత్యేక నిబంధన ద్వారానే ఖర్చు చేయాల్సి ఉంటుంది తప్ప, ఎన్నికైన సర్పంచ్ ఇష్టప్రకారమేమి ఖర్చు చేసే అధికారం, అవకాశం ఉండదు. పదవి కాంక్ష కోసం ఒక పంచాయతీకి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా వచ్చే రూ, 20, 30 లక్షల నిధుల కంటే ఎన్నికల కోసం అభ్యర్థి చేసే ఖర్చు మాత్రం రూ, 50 లక్షల వరకు ఉంటుందంటే రాజకీయాలు మనిషిని ఆర్థికంగా ఏ స్థాయికి దిగజారుస్తుందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

**ఆలోచన విధానం మారాలి..**

రాజకీయాల్లో పోటీ చేసే నాయకులతో పాటు వారికి ఓటు వేసే ఓటర్ ఆలోచన విధానం కూడా మారినప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుంది. తాజాగా గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తాయనే ప్రచారం జోరందుదుకుంది. ఏ ఒక్కరి నోట్లో చూసిన సర్పంచ్ ఎన్నికలు వస్తాయి, ఎవరు ఇంత ఖర్చు పెడతారో అనే చర్చ గ్రామాల్లో విస్తృతంగా జరుగుతుంది. ఓటుకు నోటు ఆశించకుండా అభివృద్ధి కోసం ఓటు వేస్తామని ఓటరు, తాను గెలిచేందుకు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయనని నాయకుడు ప్రతిజ్ఞతో ఎన్నికల కార్య క్షేత్రంలోకి అడుగు పెట్టినప్పుడే అభివృద్ధి పరుగులు తీస్తుంది. ఖద్దరు బట్టల కన్నీటి వ్యధ పటాపంచలవుతుంది.

## ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి,తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు చేయాలి:

### -తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామంలో తెలంగాణ రైతు సంఘం బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ, రైతులు వరి కోతలు కోసి కల్లాలలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న నేటి వరకు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదని అన్నారు. ప్రభుత్వము సన్న వడ్లు పండిస్తే 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పడం వల్ల రైతులందరూ సన్న రకాలైనటు వంటి పంటలను వేయడం జరిగింది. ఇట్టి పంటలు ఈ సంవత్సరం కంపునల్లి వచ్చి సన్న ధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయిందని, ఎకరాకు 7 కింటల నుండి 14 వరకు మాత్రమే దిగుబడి వచ్చిందని వచ్చిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే మిల్లర్లు ఈ సన్న ధాన్యం మాకు అద్దని కరాకండిగా చెప్పేస్తున్నారు. దిక్కు దోచని స్థితిలో రైతులు ఏమి చేయాలో తెలియక ధాన్యం కాడ పడి కాపులు కాస్తూ ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎలాంటి తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. సెంటర్ యజమానులు రైతులను మిల్లు ఓనర్ల దగ్గరికి పోయి తరుగు గురించి మాట్లాడుకోవాలని చెప్తా ఉన్నారని రైతులు వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక క్వింటా ధాన్యముకు 6 కిలోల నుండి 10 కిలోల వరకు తరుగు ఇస్తేనే కొంటామని మిల్లు యజమానులు చెబుతు న్నారని రైతులు చెప్పడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి తరుగు తీయకుండా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చర్య తీసుకొని ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, పురుషోత్తం మొగిలి, మోరే సంపత్, రైతులు మహారాజు రవి, ఎన్నిండ్ల శ్రీకాంత్, దుర్షనపెల్లి పురుషోత్తంరావు, లింగంపల్లి సుధాకర్ రావు, మద్రి అయిలమల్లు, కనకం రంజిత్, మొండయ్య, జంజర్ల సమ్మయ్య, మద్రి రమేష్, సకినాల సంపత్, సకినాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు పంపే యూపీఐ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన మంచినీళ్ల సాయి వర్ధన్ అనే వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తి జూన్ నెలలోఫోన్ చేసి మీ మీద సైబర్ క్రైమ్ లో కేసు ఉందని మీ మీద ఉన్న కేసు పోవాలంటే నేను పంపే యూపీఐ లింకు ద్వారా 48,760 రూపాయలు పంపితే కేసు ఉండదని చెప్పగా లింక్ ఓపెన్ చేయగా తన ఖాతాలో నుండి డబ్బులు డ్రా అయినట్టు చూపించగా ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో సాయి వర్ధన్ నవంబర్ 28 న ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, అపరిచిత వ్యక్తులు పంపే లింకులు ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్ ఉచ్చులో పడకూడదని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ సురేష్ సూచించారు

